
# బాల



Vol 3. BALA


దివ్యసౌందర్యము
James
AMLA
HAIR OIL
A HEALTHY BRAIN-COOLER
JAMES' PERFUMERY CO
MADRAS & CALCUTTA
AMLA
JAMES PERFUMERY CO
నిర్మలమగు దైవభక్తిని పెంపొందించుటకు సుందరమగు దేవాలయ మెంత అవసరమో అందమగు కురులనిచ్చి, మెదడు నుచల్లపరచుటకు జేమ్సు
ఆమ్లా అంత అవసరము.
James
PERFUMERY CO.
MADRAS
CALCUTTA

త్వరలో వస్తోంది!

సాటిలేని మేటినాటకమని
కొనియాడబడిన ........

# వింధ్యరాణి




ఆంధ్ర నాటక కళారంగంలో అసమాన
ఖ్యాతిగడించిన డి. వి. సుబ్బారావు
పుష్పవల్లి ----- రమణారావు
వరలక్ష్మి ---------- రేలంగి
డైరెక్టర్..సి. పుల్లయ్య స్టూడియో..జెమిని

నిర్మాతలు
వైజయంతీ పిలిమ్స్
లిమిటెడ్..మద్రాసు

# భారత దేశమందలి పుష్పించే చెట్లు

## సంపంగి


ఈ చెట్టును గురించి పుక్కిటి పురాణాలలోనూ, మూఢ కధలలోనూ ఎక్కువగా చెప్పుకుంటారు చావులేని తనము గుర్తుగా ఇది దేవాలయములు స్మశానముల ఎదుట ఎక్కువ పెంచ బడుతోంది, చెట్టు వేళ్లు పైకి ఊడబెరికినను ఈచెట్టు పుష్పిస్తుంది.



ఈచెట్టు వంకర టింకరగా, వెడల్పు కొమ్మలతో, బల్లెము వంటి పొడవైన ఆకులతో, 15 లేక 20 అడుగుల ఎత్తువరకు మన దేశములో అన్నిచోట్లా పెరుగుతుంది. ఫిబ్రవరి మొదలు అక్టోబరు వరకు పుష్పిస్తుంది.

సంపంగి పువ్వు నాజూకైన సువాసనతో అనేక రంగులతో వుండును. వీటిలో విరివిగా తెలుపు, ఎరుపు రంగు రేఖలమధ్య పసుపు పచ్చ చారలు వుంటాయి.


సంపంగి పువ్వు "వేణీలు" మాలలు ఎంతో బాగుంటాయి. వాసన గంటల కొలది వుంటుంది. మీచుట్టుప్రక్కల సంపంగి చెట్టును చూచి, ఈదిగువ మాలలో రంగులు పూయండి.



ఇంకొకరకము పుష్పము ముందు సంచికలో చూడండి.




టాటా ఆయిల్ మిల్సు కం|| లి||
వారి పారిశ్రామికులచే ప్రకటించబడినది.




కలకలలాడుతున్న కుటుంబం—సుఖం, సంతృప్తి సంపూర్ణ సంరక్షణంగల కుటుంబం—ది నాగపూర్ పయొనీర్స్ ఫ్యామిలీ ప్రొటెక్షన్ పాలిసీవల్ల ఈ లాభాలన్నీ కలుగుతవి. వివరాలకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి.


★

ది నాగపూర్ పయొనీర్
ఇన్సూరెన్సు కంపెనీ, లి॥ నాగపూర్

ప్రధానకార్యాలయము బొంబాయి.

★

పి. ఎస్. ఆర్. శర్మ
బ్రాంచి సెక్రటరీ, మద్రాసు బ్రాంచి,
నెం. 3, తంబుచెట్టిస్ట్రీట్, మద్రాసు 1.




# స్వతంత్ర దీపావళి అభివందనాలు

వ్యాపారస్థులకు

## మా మనవి

సరుకులు తక్కువ ధర కిచ్చేస్థలానికే రండి మరియు వ్యాపారస్థుల మన్నికల ననుసరించి. బైటూరి ఆర్డర్లను నిరంతరం సప్లయి చేయుటకు విశేషంగా నిల్వ చేసి వుంచినాము. మా కంపెనీయందు

| | | | |
|---|---|---|---|
| వస్నరాష్ట్రిం | కస్తూరిపసుపు | వట్టివేరు | పరంగిచెక్క |
| జాజికాయ | మాసుపసుపు | వస | మాపళకాయ |
| జాపత్రి | లవంగపట్ట | అక్కల్కారా | కష్మారాల్ |
| పిప్పిళ్లి | లవంగాలు | చలవమిరియాలు | మూశాంబరం |
| నేర్వాళం | వాయువిలంగ | ఓమం | పాల్మర్ధి |
| శొంఠి | ఆజమోదరం | సాంబ్రాణి | సుగంధవేరు |

ఇల్లాంటివి మావద్ద యితర రకాల మందుల మూలికలు లెక్కలేనన్ని లభించును.

**ధరలు పట్టీకొరకు వ్రాయుడు.**

లభించుస్థలము: ఎగుమతి దిగుమతిదారులు

**D. PEIRIS & CO.,**

(BRANCH) 24. BADRIAN ST. G.T. MADRAS (TEL: SUMATIPALA)

PHONE: 5196. TEL: REDWOOD
(HO) NO. 8-10, GABO'S LANE, PETTAH, COLOMBO.

బాలలూ!

చాలారోజులై మీరు కాచుకొనియున్న

శ్రీ వెంకట్రామా పిక్చర్సు వారి




# బ్రహ్మారథం

విడుదల అయింది!

★

ఎక్కడెక్కడో తెలుసా?

అక్టోబరు 29 వ తేదీని

బెజవాడ - లక్ష్మీటాకీస్
గుంటూరు - న్యూసిటీటాకీస్
రాజమండ్రి - మినర్వాసినిమా
కాకినాడ - మెజస్టిక్ సినిమా
విశాఖపట్నం - పూర్ణాథ్యేటర్
విజయనగరం - పూర్ణాథ్యేటర్

లోను

30-వ తేదీని

తెనాలి - రత్నాటాకీస్ లోను

విడుదలయింది.

★

ఈ వూళ్లలోని పిల్లలందరూ తప్పక ఈ చిత్రం చూడండి.

ఇందులో

జయమ్మ, సరోజ, సౌదామిని, శ్రీరంజని, కుమారి, అనసూయ, అద్దంకి, రఘురామయ్య, ఏ. సి. సుబ్బారావు - ఇంకా ఎన్నో వేలమంది పాల్గొన్నారు.

★

| కవి | నృత్యం | ఆర్టు | సంగీతం | స్టూడియో |
|---|---|---|---|---|
| బలిజేపల్లి | వెంపటి | శర్మ | మోతీబాబు | శోభనాచల |

దర్శకుడు: చిత్రపు నారాయణమూర్తి బి. ఎ.

ఆంధ్రవిడుదల: పూర్ణాపిక్చర్సు, గాంధినగరం, బెజవాడ.

# అశోకా ఆమ్లా

## హేర్ ఆయిల్

సుప్రశిద్ధమైనది



# ASOKA
## AMLA HAIR OIL




బాలా !

అశోకా ఆమ్లా తలనూనెను ఒకసారి వాడిచూడు. దాని చల్లదనము, సువాసన, కురులు, నిగనిగలాడుతూ, నల్లగాను, పొడవుగాను చేయుగుణము నీకే తెలియును. గుణమందేగాక యిది యింపైన పరిమళభరితమైనది.

తయారుచేయువారు :

## విజయా కెమికల్ అండ్ టాయిలెట్ వర్క్సు

21, 22, సూర్యనారాయణ చెట్టి వీధి,



# ఆనందోత్సాహాల పునఃప్రాప్తి



పండిత డి. గోపాలాచార్యులవారి

# అరుణ

## గర్భాశయ రోగనివారిణి

చాలకాలంగా గర్భాశయ రోగములతో పీడింపబడుచు, మూలబడి మూల్గుతున్న ఆమె నేడు ఆరుగ్మతల నుండి విముక్తి నొంది, సంపూర్ణారోగ్యమై, వెనుకటివలెనే విందులు, విలాసములలో పాల్గొంటూ ఉత్సాహపూరిత జీవితమును గడుపుచున్నది.

**ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్**
**మదరాసు 17**




**'BALA'** CHILDREN'S ILLUSTRATED MONTHLY

సంపాదకుడు: న్యాయపతి రాఘవరావు. బి.ఎ.

సహాయ సంపాదకురాలు: న్యాయపతి కామేశ్వరి బి. ఎ, ఎల్.టి.


సంపుటి 3] నవంబరు 1947 [సంచిక 4

# తెనుగు బాలలు

ఈ చెన్నపురిలో అనేకమంది తెనుగువారు వున్నారని ఇదివరలో రాశాను. వైశ్యులు, నాయుళ్లు, తెలగాలు, కాపులు, ఇంకా ఇంకా ఎన్నో తెగలవారు ఉద్యోగాలూ, వర్తకాలూ చేస్తూ వున్నారు. ఈ తెనుగువారి పిల్లలు చాలామంది కార్పొరేషను బడులలో అరవం చదువుకుంటున్నారు. ఎందుచేత? తెనుగు చెప్పే ఏర్పాటులు మొదటినుండీ లేవుగనుక. ఇప్పుడిప్పుడు తెనుగు పిల్లలు మళ్లీ తమ తల్లిభాషఅగు తెనుగు నేర్చుకుంటున్నారు. చాలాసంతోషం.

ఇప్పుడు యీ వూళ్లో తెనుగువాళ్లు ఎంతమంది వున్నారో లెక్కలు తీస్తున్నారు. మీ ఇంట్లో ఎవరేనా ఒకవేళ చిన్నప్పుడు అరవంచదివినా, "మా తల్లిభాష తెనుగు. మేము తెనుగు వారం" అని కార్పొరేషన్ జాబితాలలో వేయించుకోవాలి. ఎవరేనా మిమ్మల్ని అడిగితే అలాగ చెప్పాలి. ఈ సంగతి మీ ఇంట్లో పెద్దలందరికీ చెప్పండి.

"చెన్నపట్నం తెనుగుపట్నం" అని శ్రీరామచంద్రుని వెంకటప్ప గారు ఒక పుస్తకం రాశారు. అది చదివితే ఈవూరు ఎవరిదో తెలుస్తుంది. మనం చదువులోనే కాకుండా, కట్టులోనూ, మాటల్లోనూ, ప్రతీచోటా మన తెనుగుతనం చూపించాలి. తెనుగుభాషే మాట్లాడాలి. "నేను తెనుగుబాల" నని గర్వించాలి.





స్వరాజ్య దివాళి దివిటీలే
స్వాతంత్రభూమికి హారతులు.
బాలల దివాళిపండుగలే
భారతమాతకు పండుగలు.

రచన: ని॥ పార్వతీశ్వరరావు. (మదరాసు)

## దిబ్బూ దిబ్బూ దీపావళి
## మళ్లీ వచ్చె నాగులచవితి

ముగ్గులో నాగన్న



నాగులచవితి నాగన్నకి పాలు పోయండ్రా!

(రచన: జి. కోకిల, కైకలూరు)

# సంక్రాంతి "బాల"

జనవరిలో వస్తుంది

అందులో

ఎన్నో కథలు, కబుర్లూ

నాటికలు, వింతలు,

రంగుబొమ్మలు,

★ చిత్రవిచిత్రాలు, ★

త్రివర్ణ చిత్రాలు

ఉంటాయి.

ముచ్చట గొలిపే ముగ్గుల

సంక్రాంతి "బాల"

వెంటనే మీవూళ్లో ఏజంటుతో చెప్పండి

లేదా "బాల" మదరాసు 4 కి రాయండి


★

వెల 1 రూ॥

# దీపావళి విందు

రచన: పమ్మి వీరభద్రరావు-పిప్పర

రండోయి! రండోయి! తెలుగు బాలల్లార!
బాలలందరి పటాకీల పండగొచ్చింది.
దేశమంతా మనది దీపావళిమనది
స్వాతంత్ర శ్వాసతో జరుపుకుందామోయి!
బాలలంతాకలిసి మననాయకులబిల్చి
వేడ్కతో వారలకు విందులొసంగుదము.
గాంధితాతయ్యకి కోరినది చేయించి,
పటేలు ప్రభువుకు పకోడి వండించి,
జహ్వారిలాలుకు జిలేబి పెడదాము.
పట్టాభిరామునకు పాయసము ఇద్దాము.
అజాద్ భాయికి అరిసె లొండిద్దాము.
రాజేంద్రబాబుకు రవ్వలడ్డులనిచ్చి,
ప్రభువురాజాజీకి పులిహారకలిపించి,
షణ్ముఖంస్వామికీ చక్రపొంగలిచేపి,
బల్దేవుసింగుకు బరిఫీలు పెడదాము.
ఆంధ్ర కేసరికన్ని అప్పచ్చు లెడదాము.
దేశనాయకులచే దివిటీలు కొట్టించి,
దివ్యదీపాలతో పండుగనుచేతాము.



# బాలానందం

బాలా!

ఇదో తమాషా టపాకాయల దుకాణం. ఇందులో నీకు దమ్మిడీ ఖర్చు లేకుండా కావలసినన్ని మందు సామానులు దొరుకుతాయి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| కా | క | ర | పు | లు | క | డ్లు | బు |
| లు | వ్వ | జు | వ్వొ | త్తు | పు | చ్చు | క |
| చ | క్ర | రా | తా | టు | గం | పి | లు |
| దు | కా | య | లు | లు | ము | పె | ట్టె |
| మం | ము | పా | మ | ల | త్తో | గ్గి | అ |
| చ్చు | బు | డ్లు | తా | బా | లు | గు | ల |
| చి | దా | సా | లు | సిం | సి | రం | లు |
| లు | మ | కా | య | ద్రీ | సు | పై | గ |
| బా | తా | పా | టు | లు | గ్లా | లు | తీ |

సరియైనదారి తెలుసుకొని వెళ్ళు, నీకు కావలసినన్ని టపాకాయలు దొరుకుతాయి.

కూర్పు: బొల్లాప్రగడ సీతారాముడు (సింగవరం) ఇంకా ఎ. జోగారావు (చెన్నపురి) పి. హరనాథ్ (వాల్తేరు) కూడా చదరాలు పంపారు.


# టపాకీ గమ్మత్తు

బాలా!


నిరుడు దీపావళికి మానాన్న బాణాసంచా చాలా ఖరీదుగా వున్నాయని, కొంచెమే తెచ్చారు. నేనూ, మా అన్నయ్యా ఆ టపాకాయలను సరిసమానంగా పంచుకున్నాము. రేపు దీపావళికి అనగా నాకు ఒక ఆలోచన కలిగింది. అప్పుడు నేను మా అన్నయ్య దగ్గరికి పోయి ఇలా అన్నాను:

"నీకంటే నేనుఎక్కువ టపాకాయలు పేల్చుతాను చూస్తావా?" —అని అన్నాను. "పందెం" అన్నాడు మా అన్నయ్యా.

నేను మాపెరట్లోకివెళ్లి తడకకి వున్న వెదురుబద్దను తీసి, నున్నగా చెక్కి, ఒక గుల్లతాళపు చెవిని తీసుకొనివచ్చి యీ బొమ్మలోలాగ



ఆ కర్రలో దూర్చాను. తరువాత, ఆ తాళపు చెవి బెజ్జానికి సరిపడునంత లావు మేకును ఒకటి తెచ్చి, దారంతో దానిని కర్రకు కట్టేను. ఒక అర్ధణాపెట్టి మామూలు అగ్గిపెట్టె ఒకటికొన్నాను. దీపావళీనాటిరాత్రి, రెండేసిఅగ్గిపుల్లల్లోని మందుతీసి, తాళపు చెవి బెజ్జంలోనికివేసి, అందులో ఆ మేకునుపెట్టి, ఆ మేకును నేలకేసి కొట్టితే - అది "ఢాం" అని, తాటాకు టపాకాయకంటే గట్టిగా శబ్దంచేసింది.



అలాగే అగ్గిపుల్లలమందు దట్టించి, మేకు బిగించి "ఢాం! ఢాం!" అనిపించాను. ఆరాత్రి, మా అన్నయ్యా టపాకీలు "తుస్ తుస్"మని వేగంగా అయిపోయాయి. నావి "ఢామ్ ఢామ్" అని ఎంతోసేపు ప్రేలాయి. నేనే గెలిచాను!

రచన: కామర్షి వీరభద్రరావు, కాకినాడ

# అఆల దీపావళి




రచన: బి. వి. వి. ఆర్. సుబ్బారావు, సీతానగరం.

---

అదిగో, అదిగో, దీపావళి
ఆనందముగా ప్రజలందరును
ఇంటింటను దీపంబులు పెట్టి
ఈరోజుననే పిన్నా పెద్దా
ఉత్సాహముతో ఈ పండుగను
ఊరూరను చేయుదురో బాలా!
ఋషులను దేవత లెందరెందరినో
ఎన్నో బాధలు పెట్టుటయందు
ఏమియు వెరువని నరకుని వధయే
ఐనది బాలా చతుర్దశందున
ఒక్కసారిగా బాధలు తీరెను
ఓయని ముదముతో అమావాశ్యను
ఔట్లు, తారాజువ్వలు మొదలగు బాణా
సంచతో
అంతులేని ఆనందముతోను
అః చేయుదము బాలా పండుగ.

## దీపావళీగుణింతం

కథలంటే

కాకిబావకీ

కిట్టిగాడికీ

కీచుకీచు పిట్టల

కు

కూడా చాలాఇష్టం.

కృష్ణుడు

కౄరుడైన నరకాసురుడ్ని

చంపుట

కెట్టి వెరపూలేక

కేవలం, ప్రజలను రక్షించుట

కై ఆ రాక్షసుడ్ని బాణముతో

కొట్టగా, ఆ నరకాసురుడా

కోపంతో కృష్ణుని మూర్ఛబొందు

నట్లుచేయగా—"నేను వెన

కౌతానా" అంటూ సత్యభామ

కంగారుపడకుండా యుద్ధంచేసి,

నరకాసురుడి ప్రాణాలు

కః కః అనిపించింది.

రచన : గుడమెట్ల కృష్ణ

## కోపం వస్తే!

బాలా!

మా తమ్ముడికి కోపం వస్తే పాఠాలు యీ క్రింది విధంగా చదువుతాడు! ఒక్క— మొంకిజెల్ల కొట్టి సరిగా చదివించవూ?

1. కోడి ఓండ్రపెట్టును
2. పులి అంబాఅనును
3. కుక్క పలుకును
4. నెమలి ఘీంకరించును
5. పాము కేకవేయును
6. ఎద్దు ముద్దుపెట్టుకొనును
7. పంది కొక్కొరొకోఅనును
8. ఏనుగు మ్యావ్ అనును
9. చిలుక సకిలించును
10. కాకి అంకెవేయును
11. ఆవు బెకబెకలాడును
12. సింహము కూయును
13. కోతి కావుమనును
14. గాడిద బుస్సుమనును
15. తేలు మొఱుగును
16. నక్క ఘూర్ణించును
17. గుఱ్ఱము గాండ్రుమనును
18. పిల్లి మేఅనును
19. కప్ప ఘుర్ఘురించును
20. మేక కిచకిచలాడును

రచన-గాదె లక్ష్మీనరసింహస్వామి

(కటకం)

# అంతా ఒకటే!

రచన:
వద్దిపర్తి ప్రభాకరరావు
(కాకినాడ)

కుక్కా
నక్కా
పిల్లీ
నల్లీ
అన్నీ
ఒకటే

★

ఆవు
గేదె
మేక
గొర్రె
అన్నీ
ఒకటే

★

అక్కా
చెల్లీ
అన్నా
తమ్మూ
అంతా
ఒకటె

★

చెట్టూ
పుట్టా
పువ్వూ
కాయ
అంతా
ఒకటే

★

చిన్నా
పెద్దా
బీదా
సాదా
అంతా
ఒకటే

★

భూమి
మీద
దేవుని
కంటికి
అన్నీ
ఒకటె

★

అందుకు
బాలా


నువ్వూ
నేను

వాడూ
వీడూ

అందరు ఒకటె!



# అంకెల తమాషా



రచన: ధవళ వెంకటరావు (భిలాయ్ సి. పి.)

బాలా !

37 అంకెలో ఒక చిన్నగమ్మత్తుంది తెలుసా? 37 ని 3, 6, 9, 12, 15, 18, 21, చే వేరు వేరుగా గుణించిచూడు. దాని మొత్తం అన్నీ వకే అంకెగల 3 అంకెలువస్తాయి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 37 | 37 | 37 | 37 | 37 | 37 |
| 3 | 6 | 9 | 12 | 15 | 18 |
| 111 | 222 | 333 | 444 | 555 | 666 |

ఇంకో గమ్మత్తుకూడావుంది. ఈ గుణించగా వచ్చినసంఖ్య లోని అంకెలను కలిపితే, నీవు ఏ అంకెతో గుణించేవో ఆ అంకెతో సమానం అవుతుంది. ఏం?...........

## అన్నీ 4 లే!

బాలా! చూచావా మన పురాణాల్లో బ్రహ్మకి ముఖములు నాలుగు; విష్ణుకి చేతులునాలుగు; ఐరావతానికి దంతములు నాలుగు; యుగములు నాలుగు; పురుషార్థములు (ధర్మ, అర్థ, కామ మోక్షములు) నాలుగు; వేదములు నాలుగు; దిక్కులు నాలుగు; చదరానికి పార్శ్వములు నాలుగు; చతురంగబలములో నాలుగు; మంచం కోళ్లు నాలుగు; ఇంకా ఇంకా వున్నాయి - తెలుసుకో.

సంపాదన: పి. ఎ. శివరామకృష్ణ (కాకినాడ)



గుమ్మలూరి వెంకటరమణమ్మ

(విజయనగరం)

శ్రీ సరస్వతీ గానసభ, కాకినాడ, సంగీత పోటీలలో ఫిడేలుకి స్వర్ణపతక ప్రథమ బహుమానం, గాత్రమునకు ప్రత్యేక బహుమానం పొందింది.

★ ★ ★


## బాలలకు దీపావళి

బాలలూ! మదరాసులో మంచిఖద్దరు దొరకదనేవాళ్లు కదూ! ఇప్పుడాభయం లేదు. వెంటనే నాన్నతోనూ, అమ్మతోను చెప్పండి.

నాన్నకు పంచలూ;
అమ్మకు చీరలూ, రవికలూ;
బాలలకు గౌన్లు, చొక్కాలు కావాలి

ఖద్దరు వస్త్రములు ★ ఖద్దరు శిల్కులు ★ ఖద్దరు దుస్తులు కావలసినన్ని

యీ క్రిందిచోట్ల దొరుకును:

**ఖాదీభాండారం**

లజ్ కార్నర్, మైలాపూరు,
నెం. 20, గోవిందప్పనాయక వీధి,
మదరాసు.



# చిట్టి - కాకి

రచన : పిల్లలమఱ్ఱి త్రిమూర్తి.

చెట్టుమీద కాకియొకటి కూరుచున్నదీ !
చిట్టితల్లి దాన్ని చూచి పిలుచుచున్నదీ !
వెన్నముద్ద కొరకుకాకి వేచియున్నదీ
చిన్నితల్లి చేతినుండి చూరగొన్నదీ !
కావుకావు మనుచు కాకి ఎగిరిపోయిందీ
కావుకావు మనుచు చిట్టి ఏడ్చిపోయిందీ !
ముద్దు 'బాల' ఒకటి అమ్మ ముందు వేసిందీ
దాన్ని చూచి చిట్టి ఏడ్పు మానివేసింది !



# తిందాం తిందాం

సంపాదన : వడ్డాది ఈశ్వరరావు (కోటరామచంద్రపురం)

అనగా అనగా "చెయ్యి" అనే ఆమెకు : అయిదుగురు కొడుకులు పుట్టారట. అందులో పెద్దవాడిపేరు బొటకనవ్రేలు. రెండో కొడుకుపేరు చూపుడువ్రేలు; మూడోకొడుకుపేరు మధ్యవ్రేలు; నాలుగోవాడిపేరు ఉంగరంవ్రేలు; ఆఖరివాడిపేరు చిటికినవ్రేలు. ఈ ఐదుగురు అన్నదమ్ములు ఎంతో జట్టుగా వుంటూవుండగా, దీపావళీ పండగవచ్చింది. అప్పుడు చిటికినవ్రేలు :

"తిందాం, తిందాం, తిందాం"—అంది.

"ఏమిటితిందాం? ఏమిటితిందాం? ఏమిటితిందాం?" అని అడిగింది ఉంగరంవ్రేలు.

"అప్పచ్చులుతిందాం, అప్పచ్చులుతిందాం, అప్పచ్చులు తిందాం" అంది మధ్యవేలు.

"అప్పచ్చు లెలావొస్తాయి? ఎలాఒస్తాయి? ఎలాఒస్తాయి?" అంది చూపుడువ్రేలు.

"నేనేతెస్తాను! నేనేతెస్తాను! నేనేతెస్తాను!" అంది బొటకనవ్రేలు!

అప్పుడు ఆ బొటకనవ్రేలు అప్పచ్చులు తెచ్చింది.

అన్నివ్రేళ్లు కలిసి పంచుకొని తిన్నాయి.

తరువాత, ఆరాత్రి టపాకాయలు కాల్చుకున్నాయి.



# కృష్ణవేణి సిరాలు




## వాడితే మీ దస్తూరి
## ఎంతో బాగుంటుంది.

దస్తూరీ బాగుంటేనే మనం రాసింది
అందరూ సులువుగా చదువుతారు.

## కృష్ణవేణి సిరాలు

అన్నిరంగులలోను, స్టేషనరివర్తకులందరివద్దను
దొరుకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ది నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్,
యింకు మాన్షన్,
141, గోవిందప్పనాయక వీధి, మద్రాసు 1.

**Phone No. 3189**
**Grams: Permanancy, Madras.**

---


3 సం॥
గ్యారంటీ

## మేలురకపు చేతిగడియారములు

నవీన రకములు

## వెస్టెండ్ & ఫావ్రేలూబా

రిస్టువాచీలు



రూ 140 మొదలు రూ 150 వరకు ఖరీదులతో గలవు.

ఇతర రకములు

R. G. రెక్టాంగులర్ & కర్వెక్స్ పురుషులకు—రూ 125
R. G. రెక్టాంగులర్ & టోనో స్త్రీలకు—రూ 125
R. G. (వెనుకవైపు స్టీలు)...రూ 85 మొదలు గలవు.


అన్ని వాచీలు 15 జ్యూయల్సు గలవి.

వాచి రిపేరు మా ప్రత్యేకత. ఒకసారి చూచిన మీకే తెలియును

## రిజ్వాన్ అండ్ బ్రదర్సు,

ప్రొప్రయిటర్:
ఫజులుల్లా

217, చైనాబజారు రోడ్డు, జి. టి. మద్రాసు.



బాలా!

ఈ బొమ్మలో ఒక పంజరము, ఒక చిలుక ఉన్నాయి. ఆ చిలుకను చేతితో పట్టుకోకుండా, దానిని పంజరంలో పట్టాలి. ఎలాగ?—ఇదుగో ఇలాగ:

★

మీ ముక్కును నక్షత్రందగ్గరపెట్టి పంజరంవైపు చూస్తే ఆ చిలుక ఆ పంజరంలో వుంటుంది.

సంపాదన: (పేరు పంపలేదు)

---

**తెలుసా**

'బాల' సంక్రాంతి సంచిక జనవరినెలలో వస్తుంది. ఆ సంచికలో పండుగ సరదాలు, ఆటలు, తమాషాలు, కథలూ, నవ్వులూ, పువ్వులూ, ముగ్గులూ ఎన్నెన్నో వుంటాయి. తెలుసా?

# చిచ్చుబుడ్డీ!

సోముకి చిచ్చుబుడ్డీ కాల్చడం అంటే బలే సరదా. ఎలాగో అలాగ రోజూ డబ్బులు మిగిల్చి, ఒక చిచ్చుబుడ్డీ కొన్నాడు. గొప్పగా స్నేహితులందరినీ పిలిచాడు.




"ఇదుగో! వెలిగిస్తున్నాను చూడండి!" అని చిచ్చుబుడ్డీ వెలిగించాడు.

చుర చురమని కొంచెం నిప్పు రగిలి, చప్పగా వూరుకుంది ఆ చిచ్చుబుడ్డీ!

బుస్సుమని కాలకుండా ఎందుకు చప్పగాపడుకొందో చూద్దామని, సోము చిచ్చుబుడ్డీని ఇటు అటు కదిలించి, దానిపైన ముఖం పెట్టి తొంగి చూస్తున్నాడు.




ఇంతలో ఆ చిచ్చుబుడ్డీ హటాత్తుగా "బుస్సు" మంటూ పైకిలేచింది! సోము ముఖంమీద చురకలు పడ్డాయి! చూచారా చిచ్చుబుడ్డీ మోసం!




రచన : దూసి సుబ్రహ్మణ్యం (శ్రీకాకుళం)

(కుప్పిలి సూర్యనారాయణమూర్తికూడా ఇటువంటిదే పంపాడు.)

# దీపాలోయ్-దీపాలు!

రచన: గుడిపాటి శ్రీ హరికృష్ణ

దీపావళి పండుగవచ్చింది. దీపావళినాడు దీపాలవరుసలు వెలుగుతాయి. అమ్మా, అక్కయ్య, చెల్లాయిలు, బామ్మ, అమ్మమ్మ అందరూ మట్టిప్రమిదలలో, ఇత్తడి ప్రమిదలలో నూనెపోసి, ప్రత్తితో చేసిన వత్తులువేసి దీపాలు వెలిగిస్తారు. ఇంటింటా ఎంతోచూడ ముచ్చటగావుంటుంది.

ఆ రోజున పగలు ఎన్నో పిండి వంటలు వండుకొని తింటాం. వండుకోలేని డబ్బులేని చెల్లాయిలు, తమ్ముళ్లు ఎందరోవున్నారు. చాలామంది చెల్లాయిలకు, తమ్ముళ్లకు కడుపునిండా బువ్వకూడా వుండటంలేదు. బాగా అన్నం వున్నవాళ్లు, అలాటిలేని వాళ్లందరినీ పిలిచి పండుగనాడైనా కడుపునిండా తిండిపెట్టండి. తమ్ముళ్లూ, చెల్లాయిలు ఎందరో "అమ్మా బువ్వే" "అమ్మా అన్నం" "అమ్మా అప్పచ్చే" అని అడుగుతూ వాళ్ల అమ్మల కాళ్లకు అడ్డుపడి ఏడుస్తూవుంటే, మీ దగ్గరవుంటే పెట్టాలి తెలుసా? వాళ్లనాన్న ఎందుకు పెట్టలేదు? వాళ్ల అమ్మ ఎందుకు వండకూడదు? అంటారుకదూ. వాళ్లు కష్టపడి తెచ్చుకొనే డబ్బులు, వాళ్లకి చాలటంలేదు. అందుకే వున్నవాళ్లు వాళ్లకి పెట్టాలి. తెలిసిందా!

ఇంకా క్రొత్తచొక్కాలు, లాగులు, పరికిణీలు, గౌనులు ఎన్నోమీరు కట్టుకుంటారు. అందరికీ అవీ దొరకవు. లేని చెల్లాయిలు, తమ్ముళ్లు వాళ్లఅమ్మని, నాన్నని "అమ్మా గౌను కుట్టించవు?" "నాన్నా నాకు లాగూ, చొక్కా కుట్టించు" అని అడిగితే "డబ్బులేదు. ఎక్కడతేను" అని గదిమి, అట్టే వినకపోతే కొడతారు. వాళ్లకేమి తెలుసు డబ్బులేదని. ఎందరో కొత్త బట్టలు కట్టుకొంటూవుంటే చూచి అడుగుతారు. గుడ్డా ప్రియమైంది. డబ్బులేదు. అలాంటి తమ్ముళ్లకు, చెల్లాయిలకు బాగావున్నవాళ్లు

కొత్తబట్టలు కొనిఇస్తూ వుండాలి. ఇస్తే వాళ్లు ఎంతో సంతోషిస్తారు.

టపాకాయలు, మతాబులు, చిచ్చుబుడ్లు, కాకరపూవత్తులు, రకరకాలు, కొంటారు. ఎక్కువ డబ్బువున్నవాళ్లు, ఎక్కువ కొంటారు. తక్కువ వున్నవాళ్లు, తక్కువ కొంటారు. మరి అసలు కొనుక్కోలేని చెల్లాయిలు తమ్ముళ్లూ వున్నారుగా. బాగా వున్నవాళ్లు, అలాంటివాళ్లకిఇచ్చి కాల్పించాలి. అసలు ఇలాంటివి కాల్చి ఎంతోడబ్బు తగలపెట్టడం నాకు ఇష్టంలేదు. ఆ డబ్బు మిగిల్చి చదువుకోటానికి డబ్బు లేని తమ్ముళ్లకు, చెల్లాయిలకు ఇస్తే ఎంతో బాగుంటుంది. వచ్చే సంవత్సరంనుంచీ కొనడం మానేద్దాం.

ఇలా దీపావళినాడు ప్రతి ఇంటిలో దీపాలు వెలగాలి. ఆ దీపాలు అన్నీ వరుసగావుంటే ఎంత వెలుగో! అలాగే మనలో చిన్న చిన్న దీపాలువున్నాయి. అవన్నీ ఒకదాని ప్రక్క, ఒకటి వెలిగితే-అంటే మనమంతా కలిసిమెలిసి తిరిగితే ఎంత వెలుగు వస్తుందో ఆలోచించండి. జేజేలు.

# దీపాలు

పాపాయి, పాపాయి
దీపాల పండుగ
మిద్దెల్లో దీపాలు
మేడల్లో దీపాలు
వీధిలో దీపాలు
విను వీధి దీపాలు
బాలల్ల కళ్లలో
భారతీ దీపాలు
అమ్మాయి కళ్లలో
హారతుల దీపాలు
దేవుళ్ల గుళ్లలో
దేదీప్య మానాలు!

.... .... ....

మిఠాయి పండుగ
పటాసు పండుగ
బిరబిర ఎగిరే
తారా జువ్వలు
గిరగిర తిరిగే
హరి చక్రాల్
రవ్వలు రాల్చే
పువ్వుల పొట్లాల్
చిచ్చు బుడ్లు
సీమ పటాకిల్
పండుగ దీపాల్
బాలల సరదాల్!

రచన: దువ్వూరి సరస్వతి, బొంబాయి

# సామెత పదాలు

బాలా!

ఈ సామెత పదాల అర్థం మీ అమ్మనుగాని, నాన్ననిగాని, అడిగి తెలుసుకో.

1. సింహస్వప్నం
2. కాకిచూపు
3. కొంగ జపము
4. నక్కజిత్తులు
5. పాము చెవులు
6. నీళ్లమూట
7. ఉడతా భక్తి
8. గుడ్డిలో మెల్ల
9. గోడమీద పిల్లి
10. పెళ్లి నడక
11. మొసలి కన్నీరు
12. మేకపోతు గాంభీరం
13. పాముపగ
14. చాపకిందనీరు
15. నూతిలోకప్ప

నీకు యింకా వొస్తేరాయి.

కూర్పు: శాఖమూరు విజయదుర్గ (కంచల)

# ఏడవకుండా ఏడుపు

ఇదో గమ్మత్తు. ఈగమ్మత్తు చేయడానికి ముందు ఏడు మతాబా పెట్టెలు తెచ్చి నీస్నేహితుని చేతిలో పెట్టు. ఆస్నేహితుడ్ని గదిలో ఒకమూల కూచోబెట్టు. అప్పుడు నీస్నేహితుడిని ఆ మతాబా పెట్టెలు నీచేతి కిమ్మని అడుగు. వాడు అవి నీచేతికి ఇచ్చిన తరువాత నీస్నేహితుడిని ఇలాగ అడుగు:

"మూల కూచొని నువ్వునాకెన్ని ఇస్తివి?" అని అడుగు.

అంటే వాడు: "మూలను కూచొని ఏడిస్తిని"

అనిజవాబు చెప్తాడు! చూశావా? నిజంగా ఏడవకుండా వాడిచేత "ఏడిస్తిని" అని అనిపించేం? ఇదేగమ్మత్తు.

రచన: ఆచంట రామకృష్ణారావు





ఆ తల్లి పిల్లల ఆనందానికి కారణం మీరు వెంటనే ఊహించ వచ్చును. మంచి రుచికరమైన ఆహారమే ఆనందానికి కారణం. పులుసు, కూరలూ, పచ్చళ్లూ, రుచికరంగా వుండాలంటే

**L. G.** మార్కు ఇంగువనే వాడాలి.

## లాల్జీ గోధూ అండ్ కంపెనీ

సౌకార్ పేట :: మదరాసు

---



## టపాకాయల తాత

ఈ తాతకికూడా **దీపా**వళీఅంటే బలేఇష్టం. కాని, పాపం, టపాకాయలు కొనడానికి తాత దగ్గర డబ్బులు లేవట! విచారంగావున్నాడు. ఎవరైనా పిల్లలు టపాకాయలు కొనిఇస్తే, యీ బొమ్మ తిరగేసి చూడండి— ఎలాగుంటాడో తెలుస్తుంది.

రచన : టి. వి. గోపాల్ (చెన్నపురి)

# నరకాసురవధ (నాటక)

రచన: చామర్తి కామేశ్వరరావు (కాశీబుగ్గ)

---

(I టవ రంగం. శ్రీ విష్ణు, భూదేవి. సమయం సాయంత్రం.)

భూదేవి:— (పాట)

లోకాలఁగాచేటి-ఓ-లోకనాధా !
సాధుజనులనుగాచు-ఓ-జగన్నాధా !
దీనులనుబ్రోచేటి-ఓ-దేవదేవా !
భక్తులనురక్షించు-ఓ-పరంధామా !
నాకోర్కెతీర్పవా-నారాయణుండా !
జోహారు, జోహారు-శ్రీ మహావిష్ణూ !

విష్ణు:-భూదేవీ ! నీభక్తికి చాలా సంతోషించాను. నీకోరిక ఏమిటో చెప్పు, తప్పకుండా తీరుస్తా.

భూదేవి:-ఓ విష్ణుదేవా ! ఇప్పుడు నాకు ఒక చక్కని చిట్టితండ్రిని ఇయ్యి.

విష్ణు:-భూదేవీ ! ఇప్పుడు సాయంకాలం వేళకదా ? ఇలాంటివేళకి అసురసంధ్య అంటారు. అంటే రాక్షసులకు తగినవేళ అన్నమాట. ఈ వేళలో రాక్షసులకు బలమెక్కువ. ఇప్పుడు నీకుగాని కుమారునిఇచ్చేనంటే వాఁడు రాక్షసులలాగు దుర్మార్గుఁడౌతాఁడు.

భూదేవి:-దేవా ! ఏలాంటివాఁడైనాసరే, నాకు యిప్పుడే కుమారుణ్ణి ఇయ్యి.

విష్ణు:-దేవీ ! సరే ! నీమాట చెల్లించడానికి నీకు కుమారుణ్ణిఇచ్చాను.

[ఒక పిల్లవాడుపుట్టి కార్, కార్, అని ఏడ్చుచుండును.]

ఇదిగోభూదేవీ ! వీఁడిపేరు నరకుఁడు. ఇక నేవెళ్లివస్తా.
(విష్ణు మాయమగును.)

భూదేవి:-(నరకుని ఎత్తుకొని.) నా చిట్టితండ్రీ! ఆకలేస్తున్నదా? ఏడుస్తున్నావ్? హాయి, హాయి, నాబంగారు తండ్రివికదూ, ఊరుకో, నాన్నా! ఊరుకో; ఆ! ఆశ్చర్యం! అప్పుడే ఎంత వాడివైపోయావు; ఎంతబరువైపోయావు! నిన్ను మరిమోయ లేను. (నరకుని క్రిందకుదించును.)

నరకుడు:-అమ్మా! నీవుండు. నేనొకసారి లోకాలన్నీ తిరిగొస్తాను. వేగమే వచ్చేస్తానులే, చాలామంది స్నేహితులతో కలిసివస్తాను.

భూదేవి:-వెళ్ళిరానాన్నా! వేగంరా. నిన్నువొదిలి ఒకక్షణంకూడా వుండలేను. ఎవ్వరితోనూ దెబ్బలాడకు. ఎవ్వరికీ ఏబాధలూ పెట్టకు. నిన్నందఱూ చెడ్డవాడివంటారు. మీనాన్నకికూడా నీమీద కోపంవస్తుంది.

నరకుడు:-అలాగేనేలఅమ్మా! ఇకవుండు, వెళ్ళివస్తా. (వెళ్ళును.)

[2-వ రంగం-నరకుడు, రాక్షసులు, మునులు]

రాక్షసులు:-జే! నరకమహారాజులుంగారికీ జే! ఓ ప్రజలారా జాగ్రత్త! మా నరకమహారాజులుంగారు లోకాలలో తిర్గడానికి బయలుదేరారు. ఆయనకి మీరందఱూ దండంపెట్టండి. పూజలు చేయండి. కట్నాలు, కానుకలుఇయ్యండి. నరకచక్రవర్తిగారికీ జే! అనండి.

మునులు:-ఛీ, రాక్షసుల్లారా! ఈ నరకుడికాపూజలు?

రాక్షసులు:-ఏం, మునులూ! నరకచక్రవర్తిగారినికి పూజించరూ! వారెలాంటివారో తెలియునా? వినండి.

పాట:

కోపంవస్తే కులగిరులన్నీ-కూలద్రోసుతారూ, భళా, భళి!
కోపంవస్తే లోకాలన్నీ-కుంయ్‌మనిపిస్తారూ; భళా, భళి!
కోపంవస్తే దేవతలందఱి-కొంపలుతీస్తారూ; భళా, భళి!
కోపంవస్తే మనుష్యులందర్నీ-కూరగతింటారు; భళా, భళి!
స్త్రీలందర్నీ-చెరబెడతారు; వహ, వ్వాహ!

ఊఁట్యాగీట్యా-కాల్చిస్తారు; వహ్, వ్వాహ్!
ఆసులం పాస్తులం-అంటేస్తారు; వహ్, వ్వాహ్!
నరకమహారాజులుంగారికి-నమస్కారమనండీ!
జై! నరకమహారాజులుంగారికి-జై, జై, అనండీ

మునులు:-ఓ రాక్షసుల్లారా! మా మునులదెబ్బ మీకు తెలియదు గాబోలు; మేముగాని శపించామంటే మీరు, మీనరకుఁడు బుగ్గి బుగ్గయిపోతారు! పోనీ దేవునికొడుకుకదా అనిఊరుకుంటున్నాం. లేకపోతేనా ఈపాటికి మీపని చెప్తుం!

నరకుడు:-రాక్షసవీరుల్లారా! చూస్తారేమిటి? ఒక్కమారు ఈగెడ్డాం గాళ్ళ గెడ్డాలుపట్టుకొని, ఒకజాడింపు జాడించండి, ఊఁ, కానీ!

రాక్షసులు:-చిత్తం. (మునులగెడ్డాలుపట్టి పీకుచుందురు.)

1. ముని:-అయ్యో! బాధ! బాధ! అరెరే! రాక్షసా! నాగెడ్డాం ఒదిలెయ్యరా! నీ పుణ్యముంటుంది!

2. ముని:-అబ్బా! అబ్బా! గెడ్డాం ఊడిపోతున్నాది! నీపుణ్యం వుంటుంది, ఒదిలెయ్యరా!

3. ముని:-ఓరి దుర్మార్గుఁడా! ఎన్నిసంవత్సరాలనుంచో పెరిగిందిరా నాగెడ్డాం. నీ చేతులుపడా! ఇవాళతెంపేశావు. అబ్బబ్బా! ఎంత నెత్తురు కార్తున్నాదిరా! బాధ! బాధ!

నరకుఁడు:-ఓ వీరరాక్షసుల్లారా! ఇక ఈ గోచీగాళ్ళని ఒదిలీయండి! స్వర్గానికివెళ్ళి దేవతలమీద పడదాం. ఇంద్రుఁడి స్వారాజ్యం తీసుకుందాం. ఆ దేవతలకి చావులేదట! ఏలాగచావులేదో చూద్దాం!

రాక్షసులు:-చిత్తం! జే! నరకమహారాజులుంగారికీ జే! పోండి మునులారా! మా చక్రవర్తిగారిదయవలన బ్రతికేరు. (అంతా వెళ్ళెదరు.)

[3-వ రంగం, కృష్ణుడు, సత్య, దేవతలు, మునులు, ప్రజలు, గరుత్మంతుడు.]

ప్రజలు:-కృష్ణా! మమ్మురక్షింపవా?

మునులు:-వాసుదేవా! మమ్ము కాపాడవా?

దేవతలు:-పరమాత్మా! మేమీబాధలు మరిభరించలేం.

ప్రజలు:— (పాట)

చస్తున్నాం-చస్తున్నాం-స్వామీ! మమ్ములకాపాడు;
మరి, బ్రతుకలేం-మరి, బ్రతుకాలేం-మాధవ! మమ్ము రక్షింపు;
కృష్ణయ్యా! కృష్ణయ్యా!-కృపజూడుము మమ్ము-కృష్ణయ్యా!
ఇళ్ళూ-ఊళ్ళూ-ఆస్తుల్-పాస్తుల్-పిల్లల్-పెద్దల్;
అయ్యో! అయ్యో! సర్వనాశనము-అయ్యా! రక్షించు,

కృష్ణయ్యా! రక్షించు.

కృష్ణుడు:-సరే, ఏంభయమొచ్చింది చెప్పండి! రక్షిస్తాను.

దేవతలు:-మేమేంచెప్తాం, మీకు తెలియకపోతేకదూ? మాతరఫున, సత్యభామతల్లియే చెప్తుంది.

సత్య:- అయ్యా! మీకెందుకుభయం. నేనేచెప్తాను. కృష్ణా!వీరిబాధలేమిటో తెలుసా? నరకునిబాధలు పడలేకుండావున్నారు.

కృ:- ఓస్, ఇదాసంగతి. వాడునాకొడుకుగదా అని వాడినిగురించి నాతో చెప్పడాన్కి భయపడుతున్నారా? ఆభయమొద్దు. మీరందరూ నాపిల్లలుకారూ? ధర్మంకోసం, తప్పకుండా వాణ్ణిశిక్షించి, మిమ్మురక్షిస్తా. ఇకవెళ్లండి.

అందరు:- కృష్ణా! రక్షించు. సెలవు. (వెళ్లెదరు.)

[4 రంగం. కృష్ణుడు, సత్యభామ, గరుత్మంతుడు.]

కృ:- గరుత్మంతా! నరకునిమీదికి యుద్ధానికివెళ్లాలి. నీవు తయారుగావున్నావా?

గరు:- చిత్తం. నేనెప్పుడూతయారే, బయలుదేరండి, ఇదిగో యిప్పుడే నరకునివద్దకు మిమ్ముమోసుక వెళ్తా.

సత్య:- కృష్ణా! నేనుకూడావస్తా. నీవు నరకునితో యుద్ధం చేస్తుంటే చూడాలనివుంది.

కృష్ణు:- ఓహో! సత్యా! నీకు సవతితల్లి ప్రేమపోలేదు. నేనునరకుని చంపుతుంటే చూడాలని వుందా?

సత్య:- కృష్ణా! సవతితల్లిప్రేమ అంటావేమిటి! నీకొడుకును నీవుచంపుతుంటేలేదు, నేను చూస్తేనేతప్పా?

కృ:- అబ్బా! సత్యా! చెప్పేవే. విను నాకొడుకేమిటి? నీసవతి కొడుకేమిటి? దుర్మార్గులందర్నీ శిక్షించాలి. ఉత్తినే హాశ్యానికి అలా అన్నా. పద, గరుత్మంతుని మీదకూర్చో, వేగంగావెళ్ళి ఆ నరకుని పని పడ్దాం. (గరుడునిపై ఎక్కి-వెళ్ళెదరు.)

[5 రంగం. కృష్ణుడు సత్య, గరుడుఁడు; నరకుడు, రాక్షసులు.]

కృష్ణుడు:- నరకా! నీబాధలు అన్నిలోకాలలో జాస్తి అయిపోయాయి. ఇకనైనా నీ దుర్మార్గం మానుకో. అందరితోనూ కలసి, మెలసి హాయిగావుండు.

నరకుడు:- కృష్ణా! ఈ కబుర్లన్నీ ఎందుకు. నాదెబ్బ చూడాలని వుంటే చూడు, లేదా వెళ్లిపో!

కృ:- నరకా! నేనువుత్తనే వెళిపోవడానికి రాలేదు. నిన్ను మంచిగా చేయడమో, నిన్నుచంపడమో ఇప్పుడునాపని.

నర:- కృష్ణా! నీవు చంపినట్టేవున్నావు. ఉత్త కబుర్ల రాయుడివి. నీవు రాకుండా ఆడదాన్నికూడా ఎందుకు తెచ్చావు?

సత్య:-ఓరి నరకా! నన్ను కృష్ణుడు తేలేదు. నేనేవచ్చా.ఎందుకొచ్చానో చెప్పనా? నిన్ను శిక్షించడానికి. కృష్ణుఁడు ఒకవేళ వెనుతీస్తే, నేనే నీపనిపట్టి లోకులను రక్షించాలని వచ్చాను.

కృష్ణు:- సత్యా! నువ్వూవూరుకో, నేనేనీని పనిపడ్తా. నరకా! కాచుకో బాణంవదిలేను. (బాణంవదలును. బాణం రంయి, రంయిమని వెళ్ళును.)

నర:- కృష్ణా! నాదెబ్బచూచికో! ఇదిగోనీబాణం, నాబాణంతో విరగగొడ్తా (బాణంవదలును)అయిందా నీబాణంపని! విరిగిపోయింది.

సత్య:- కృష్ణా! నీవు కొంతసేపువుండు. నేను వీనితోయుద్ధం చేయాలని వుంది.

కృ:- సరే, సత్యా! యుద్ధంచేయి, గానినువ్వుమటుకు వీణ్ణిచంపకు.

సత్య:- కృష్ణా! అలాగే. నరకా! బాణంవదుల్తున్నాను, కాచుకో. (వదలును.)

నర:- అబ్బా! సత్యభామా! నీబాణం కాచుకోలేకపోయాను. సరేనీవు ఆడదానివి. నీతోయుద్ధంచేస్తే నాకేంపేరా, గీరా?

కృష్ణు:- సత్యా! నీవువుండు. నేనేవీనితో యుద్ధంచేస్తా. ఆలస్యమెందుకు, నరకా! నీకుఇవాళతో నూరేళ్ళూనిండేయి. అడ్డులేనిచక్రాన్ని వదుల్తున్నాను. ఓచక్రమా! (చక్రం, రంయి, రంయి, మనుచప్పుడుతో వచ్చును.)

చక్రం:- దేవా! కృష్ణా! ఏమిఆజ్ఞ?

కృ:- చక్రమా! వేగంగా నరకుని చంపి, రా!

చక్రం:-చిత్తం, ఇదిగో, చిటికలోచంపేస్తా,(రంయి,మనివెళ్ళిచంపును.)



రాక్షసులు:-హా! బాబో! నరకుఁడుచచ్చేఁడు. ఓరాక్షసుల్లారా! పదం డట్రా? మరిక్కడుండొద్దు. (పారిపోయెదరు.)

కృ:- గరుత్మంతా! నరకుఁడు ఖైదులోపెట్టిన, స్త్రీలను, పిల్లలను, మునులను, దేవతలను, అందర్నీ విడుపించిరా.

గరు:-చిత్తం, ఇదిగో,ఇప్పుడే విడుపించుకవస్తా. (వెళ్ళివిడిపించి తెచ్చును.) ప్రజలు:- (పాట)

నరకునిచంపిన కృష్ణమ్మా! నమస్కారమిదె కృష్ణమ్మా!
గోకులవాసా కృష్ణమ్మా! గోపరిపాలక కృష్ణమ్మా!
మురళివినోదా కృష్ణమ్మా! గరుడవాహనా కృష్ణమ్మా!
మమ్ములగాచిన కృష్ణమ్మా! ధర్మమునిల్పిన! కృష్ణమ్మా!
జై,జై,జై జై, కృష్ణమ్మా! జగన్నాయకా కృష్ణమ్మా!

కృష్ణు:- ఓ ప్రజలారా! దేవతలారా! ఇవాళ ఆశ్వీయుజ బహుళ చతుర్దశి. ఈరోజున దుర్మార్గుఁడైన నరకుడ్ని చంపేను కాబట్టి ఈరోజును నరకచతుర్దశి అనుపేరుతో పండుగ చేసుకోండి, సంతోషించండి. రేపు అమావాస్య. రేపురాత్రి అందరూ మీ మీయిండ్లలో దీపాలు వెలింగించుకోండి. బాణాసంచాకాల్చండి. రేపటిరోజును దీపావళీఅమావాస్య అనేపేరుతో పిల్చుకోండి. ఇలాగ దీపాలు వెలిగించడంవలన ఒకలాభం కూడావుంది. ఇప్పుడు వర్షాకాలం పూర్తిఅయిందికదా? ఇంతకు ముందువర్షాలకు గడ్డి, గాదర పుట్టి, ఎక్కడపడితే అక్కడ నీరునిలవవుండి దోమలు, పురుగులు కావలసినన్ని పుట్టి బాధిస్తున్నాయి. మీరుదీపాలువెలిగిస్తే దోమలు, పురుగులు, దీపాల దగ్గరకువచ్చి, కాలి, చస్తాయి. నూనెలో అంటుకొని చస్తాయి. ఇంకాబాణాసంచా కాల్చినందున ఆపొగకికూడా అవి చస్తాయి. ప్రతీసంవత్సరం యిలాగే పండుగచేసుకోండి.

ప్రజలు:- జై,జై, శ్రీకృష్ణభగవానులకూ జై!

పిల్లలు:- కృష్ణప్పా! మా పిల్లలకు మంచి పండుగయిచ్చేవు. నీకు మాజోతలు.

(అన్నిహక్కులు రచయితవి)

అంకెలమనిషి



పంపినది: అమ్మాజీ విజయకిరీటి (నిడదవోలు)


మీ బిడ్డ లివర్ అండ్ స్ప్లీను వ్యాధిచే

బాధపడుచున్న యెడల వెంటనే

పాత్రుడుగారి

# బాలసంజీవిని

యీయండి

ఇతర మందులన్నిటికన్న ఇది ప్రశస్తమని మీకే తెలియగలదు.

వివరములకు:

డా॥ పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదరు,

11 దక్షిణమాడావీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణం బ్రాంచి:
నెం. 7, సారంగపాణి కోవిల్
తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి:
నెం. 15, పుగ్గలైపిళ్ళై వీధి,
తెప్పకోలం




# బాల కాశీమజిలీలు




రచయిత : కొండపల్లి వెంకటరామదాస్, తుని.

## 8 వ మజిలీ

బాలయ్యా, తాతయ్యా ఎనిమిదవ మజిలీ హాయిగా చేరుకున్నారు. మామూలుగా బస ఏర్పాటులన్నీ అయ్యేక, ఆ ఊరులోని వింతలు చూడడానికి తాతయ్యను కూడా నడిపించుకొని తీసుకుని వెళ్లేడు. అలా వెళ్లివెళ్లి చివరికి ఆవూరి నడివీధుల మొగలో కొచ్చేసరికి అక్కడ ఒక పెద్ద గుండ్రని రాతిఅరుగుమీద ఒక మనిషి బొమ్మచుట్టూ, ఒక గాడిదబొమ్మ, ఒక కుక్క బొమ్మ, ఒక కోతిబొమ్మ బలే అందంగా చెక్కబడి ఉన్నాయి! మధ్యమధ్య కొంత మంది ప్రజలువస్తూ, ఆబొమ్మల మీద పువ్వులూ అవి పూజించి, పోతూ వున్నారు. ఇదిగాక ఆ అరుగు చుట్టూ అంచులమీద చిన్న అక్షరాలతో ఇలా వుంది.

**మనుష్యలోకానికి మేలుచేసిన మేటిజంతువులు.**

## మనిషి ఆయువు కథ

ఈవింత చూచిన బాలయ్యా, తాతయ్యను ప్రశ్నిస్తే, తాతయ్యా బాలయ్యను బసలోనికి తీసుకొని వెళ్లి, ఈవింత కథ నిలా ఏకరువు పెట్టూన్నాడు:

బాలయ్యా! చూచిన వింతలలో, మనకిది చాలా గొప్పది! వేదాంత గాథయున్నూ! శ్రద్ధగా వినవోయ్! మొట్ట మొదట మన అందరి పుట్టుకకూ, ఈ ప్రపంచంలో అన్నిజీవుల పుట్టుకకు ఆధారుడైన శ్రీ బ్రహ్మదేవుడు, సమస్త ప్రాణికోటికి "ఆయువు" అనగా "జీవించు కాలము" నలభై సంవత్సరాలుగా వుంచాడు. ఇలాకొన్ని సంవత్సరాలు గడవగా గడవగా, అన్ని ప్రాణులలోనూ ముందట భూలోకంలోవున్న "గాడిద"కు, తను పడేకష్టాలు వల్ల తన బ్రతుకు మీద విరక్తి కలిగి, మంచిరోజు

చూచుకొని, బ్రహ్మలోకానికి ప్రయాణం కట్టింది. బ్రహ్మదేముని ముందఱ తనుపడే కష్టాలు విన్నవించుకొంది. తన ఆయువులో 20 సంవత్సరాలు తగ్గించమని ప్రార్థించింది. అప్పుడు బ్రహ్మదేవుడు ఆలోచించి, ఆగాడిదతో ఇలా అన్నాడు: "ఓగాడిదా! నీప్రార్థన కెంతో సంతోషమైనది. సరే! నీకే కాకుండా, నీ జాతి వారందఱికీ మీకు నేనిచ్చిన ఆయువులో 20 సంవత్సరాలు తగ్గించేను. పో! అన్నాడు."

అప్పుడు గాడిద మహాసంతోషంతో తిరిగి భూలోకానికి వచ్చేస్తూండగా, మార్గంలో ఓకుక్క, గాడిద కెదురై ఇలా అంది. "ఏవండోయ్ గాడిదమామా! ఏమిటి సంగతి! బలే ఇదిగా వున్నారే! ఎక్కడ నుంచి వస్తూంట?"

అప్పుడు గాడిద మామ ఇలా అంది కుక్కతో. అబ్బే ఏంలేదు కుక్కల్లుడుగారూ! ఈ భూలోకంలోవుండే మనుష్యులు పెట్టే బాధలునీకు తెలుసుగదా! ఈ బాధలు పడలేక బ్రహ్మదేవుడి దగ్గఱకువెళ్లి నాఆయువు తగ్గించుకొచ్చాను. మరి నేవెళతా?

ఈగాడిద మామ మాటలు వినగానే, కుక్కల్లుడుగారికి కూడా తాను పడే బాధలు జ్ఞాపకానికొచ్చినై. వెంటనే నేను కూడా వెళ్లుతానని నిశ్చయించుకొని బ్రహ్మదేముడి దగ్గఱకు వెళ్లి నమస్కారం చేసి ఇలా ప్రార్థించింది. "ఓ దేవా! భూలోకంలో వున్న ప్రజలు, నన్ను, మాజాతివారిని అష్టకష్టాలు పెట్టూన్నారు. వాళ్ల ఆస్థిపాస్తులను మేము రాత్రింపగళ్లు కాచుకుని కూర్చుంటే మాకు కడుపునిండా అన్నమైన పెట్టకుండా వాళ్లుహాయిగా కులుకుతున్నారు. పైగా దారమ్మట పోయే ప్రతిచిన్న బ్బాయికి, మేమంటేఅనువే! అందువల్ల నాకు నీవిచ్చిన ఆయువులో, గాడిదకు తగ్గించేసినట్లే తగ్గించి వేయి."

ఈప్రార్థనతో బ్రహ్మదేముడు సంతోషించి, ఆకుక్కకేకాకుండా ఆకుక్కజాతి కంతకూ 20 ఏళ్లు ఆయువుండే లాగా వరమిచ్చి పంపించాడు.

అలా బ్రహ్మదేముడి దగ్గఱ వరం పొంది, బ్రహ్మానందతో కుక్క భూలోకానికి పరుగు లెత్తూ వస్తూంటే మార్గంలో ఒక చెట్టుమీద వున్న ఓకోతి ఆకుక్క

నిలా అడిగింది: ఏమిరోయ్ కుక్క మనవడూ, ఏమిటీవాళ బలేభోజనందారికిందా? ఉషారుగా వున్నావ్! ఏమిటి కథ?


అప్పుడు కుక్క జరిగిన సంగతల్లా కోతితాతగారికి విన్నవించుకొని వెళ్లిపోయింది. ఇహ కోతితాతకుమాత్రం విరక్తికలక్కుండా వుంటుందా? ఎన్నాళ్లిలా కాయలూ, కసుర్లూ తింటూ పిల్లల్ని మోసగించి రొట్టె ముక్కలుతింటూ జీవించటమని ఊహించుకొని బ్రహ్మదేముడి దగ్గఱకువెళ్లి గాడిదా, కుక్కా ప్రార్థించినట్లే ప్రార్థించగా, బ్రహ్మదేముడు ఆకోతి జాతి వారందఱకీ 20 ఏళ్లే బ్రతికేటట్టు వరమిచ్చి సాగనంపాడు.

బ్రహ్మవరం పొందిన ఆకోతి అత్యానందంతో గెంతుతూ, మొగ్గలూ వేసుకుంటూ వస్తూండగా, మార్గంలో ఆకోతికి నలభైయోపది దగ్గఱ పడిన ఓమనిషి ఎదురై ఆకోతితో ఇలా అన్నాడు. "ఏవండోయ్! తిమ్మన్నగారు! బలే ఊషారుగావున్నారు. ఏమిటికథ?" ఆ తిమ్మన్నగారు, మనిషిగారిని ఓసారి వెక్కిరించి "బలేమనిషివి బాబూ! ఏమీ తెలియని నంగనాచిలా అడుగుతున్నావా? అసలు మీమనుష్యులు, మావంటి జంతువులను పెట్టేబాధలంతూ పొంతూ వుందటరా బాబూ! అందుకనే, గాడిద బ్రహ్మదేముడి దగ్గఱకు వెళ్లి తన ఆయువు 20 సంవత్సరాలు తగ్గించుకునిరాగా అదిచూచి కుక్క బయలుదేరి తనూ ఒక 20 ఏళ్లు తగ్గించుకొంది. నేనెందుకు వూరుకోవాలని, నేనూవెళ్లి ఇప్పుడే నా ఆయువులో 20 ఏళ్లు తగ్గించుకొచ్చాను. ఇంక ఈ భూలోకంలో మీ మనుష్యులంతా పుట్టికట్టుకు ఊరేగండి, మాకేం!" అంటూ మరో సారి మనిషిగార్ని వెక్కిరించి వెళ్లిపోయింది.

అప్పుడు మనిషిగారు, ఒకసారి తిమ్మన్నగారు వెళ్లిపోయిన దిక్కువైపుకు బుర్ర తటపటాయించి, ఆలోచించి తనూ బ్రహ్మలోకం వెళ్లి బ్రహ్మకు సాష్టాంగపడి నమస్కరించి చేతులు జోడించి ఇలా అన్నాడు: "ఓసృష్టికర్తా! మనుష్యలోకంలో మనుష్యులకు నీవిచ్చిన ఆయుస్సు గడువు చాలటంలేదు. తీరా పెళ్లిపెడాకులయి, సంతానం

కల్గిన వెంటనే మానవ ఆయువు గడువు దగ్గఱపడటంవల్ల, మేము మాపిల్లాజల్లకు సరియైన ముచ్చట్లు చేయకుండా, మరణించవలసి వస్తూంది. ఇప్పుడు నాకప్పుడే 38 వ ఏడు దాటుతూంది. నాకు ఇంటినిండా తట్టెడు సంతానం. నా పిల్లలకెంతో నిర్వాకం చేయవలసి వుంది. అందువల్ల నాకు నీకు తోచినన్ని మరిన్ని ఏళ్లు ఆయువు దయచేయవూ! అని వినయంగా ప్రార్థించటంతోనే, బ్రహ్మదేముని మనస్సుకరగి ఆ మనిషితో ఇలా అన్నాడు. "ఓమనిషీ! సరే! నీకేకాకుండా, మీ మనిషిజాతికంతటికీ, నావద్ద వుండిపోయిన గాడిదయొక్క 20 ఏళ్లు, కుక్కయొక్క 20 ఏళ్లు, కోతియొక్క 20 ఏళ్లు మొత్తం 60 ఏళ్లు కలిపి ఇచ్చేస్తున్నాను. అందువల ఇహ మీాద మీామనిషి లోకానికి మొత్తం ఆయుషు 100 సంవత్సరాలు. ఇహ సంతోషంగా, మీా జాతి అంతకీ ఈ కబురుచెప్పి నీ భార్యా పిల్లలతో హాయిగా జీవించు. వెళ్లు."

ఆ విధంగా బ్రహ్మదేముని దగ్గఱ శెలవు పుచ్చుకొని, ఆ మనిషి, ఈ క్రొత్త శుభవార్త భూలోకంలో వున్న దేశ దేశాలకు చాటింపుల ద్వారా, చారుల ద్వారా తెలియపర్చి, మానవ లోకాన్ని అంతటినీ సంతోషమయంగా చేసాడు. అందులో మరొక విశేషం. బ్రహ్మదేముని



దగ్గఱ వరంపొందిన మనిషి కొన్ని వేల సంవత్సరాల క్రితం, మనం మజిలీ చేసిన ఈ ప్రదేశంలోనే వుండి వుండొచ్చు. అందుకనే, తన ప్రతిభ తెలియటంకోసం ఈ విధంగా బొమ్మలు చెక్కించాడు. అతనినే, ఆదర్శ పురుషునిగా ఎంచి, ఇప్పటికీ ప్రజలక్కడక్కడ పూజిస్తూంటారు. అదీ ఇందులో గల విశేషం బాలయ్యా!"

అంటే బాలయ్య ఊకొట్టివిని ఊరుకుంటాడా! లేదు. తాతయ్యా నిలా అడుగుతున్నాడు "అయితే తాతయ్యా, మనిషికి, గాడిదేళ్లు, కుక్కయేళ్లు, కోతిఏళ్లు వంట పెట్టడం అంటే ఏమిటి తాతయ్యా?

"అంటే తాతయ్య బాలయ్య సంశయం ఈ విధంగా తీరుస్తున్నాడు. చూడు! బాలయ్యా లోకంలో మనుష్యులు మాకేమని కాతరుచేయకుండా, 40 సంవత్సరాలొచ్చేదాకా తిరుగుతారు, అంటే అది అసలు మనుష్యుని ఆయువు గడువన్నమాట. ఆపైని గాడిదేళ్లు కలవటంవల్ల, ఈ మనుష్యులు, సంసారమని, సాగరమని బరువువహించి, గాడిదవలె తమసంసారాలకోసం బాధలు పడ్తూంటారు. తర్వాత కుక్కఏళ్లు కలవగానే, మనుష్యులలో కొంచెం సత్తాతగ్గి, ఎల్లప్పుడూ విశ్రాంతి తీసుకుందామనుకుంటూ, తాము గడించిన సొమ్ము పిల్లలు వాళ్లు తగలెట్టకుండా జాగ్రత్తగా కుక్కవలె వాళ్ల వాళ్ల ఇళ్లుకాచుకొని వుంటారు. అటుమీదట కోతిఏళ్లు కలవగానే, మనుష్యులు కదల మెదలలేని స్థితికల్గి, దృష్టిలోపముకల్గి, ఈ పిల్లలచేతా, ఆపిల్లలచేతా వేళాకోళాలుపడ్తూ, కోతివలె కోపంకల్గి ఎప్పుడు చిరాకుగావుండి జీవిస్తారు. ఇక నీసంశయం తేలిందా బాలయ్యా!

అంటే, తాతయ్యా! బలేసంశయం తీర్చావు. ఇదుగో మళ్లా మజిలీకి సన్నాహాలు చేస్తూన్నాను, అందాకా నీవు విశ్రాంతి తీసుకో అంటో బాలయ్య తన పని కానిస్తూన్నాడు. మళ్లా మజిలీలో కల్సుకుందాం—ఏం?





# అనిల్ బాబు

★

## దీపావళీ ముచ్చట్లు


[బాల విలేఖరి]

పొట్టివాడికి పుట్టెడు బుద్ధులంటారు. దీపావళికి అనిల్ నాన్న టపాకాయలు కొన్నారు. ఎండలో పెట్టి: "బాబూ! చూస్తూవుండు" అని అనిల్‌తో చెప్పారట. వాడికన్నా మూడురెట్లు పొడుగుగల కర్రఒకటి పుచ్చుకొని, బాణాసంచా చుట్టూ తిరుగుతూ కాపలాకాస్తూవుండగా, ఒక సీతాకోక చిలుకవచ్చి టపాకాయలమీద వ్రాలింది. దాన్ని చూసి, అనిల్ ఓ కేకతో: "నాన్నా! ఆ సీతాకోక చిలుక నాటపాకాయలు తినేస్తూంది!" అంటూ దానిని కర్రతో తరిమేశాడు.

అనిల్ తల్లి వాణ్ణి ఒళ్లో వేసుకుని ముద్దులాడుతూ: 'నారాజా! నా కాసుల పేరు...' అనగానే, ఛటాలున అమ్మ ఒడిలోనుంచి లేచిపోయి నాన్నదగ్గరకెళ్ళి, చాలాకోపంగా: "నాన్నా! చూడు! అమ్మ నన్ను 'రాజా' అంటూంది! నేను రజనీబాబు కుక్కనా నాన్నా!–" అని అడిగాడు. రజనీబాబు కుక్క పేరు రాజాలెండి.

అనిల్‌కి, వాడినాన్న ఈమధ్యనే ఒక ఎలక్ట్రిక్ టేబిల్ లైట్ కొన్నారట. "అనిల్! ఇది నీచదువుకోసమే" అని వాళ్ళనాన్న అన్నారట. అందుకోసం పగలుకూడా లైటువేసుకొని 'బాల' పుస్తకం చదివేస్తూంటాడట.

అనిల్‌కి ఎన్నోయేళ్ళు లేవు. మూడేళ్లు. నీకెన్నేళ్లురా అనిలంటే, రెండువేళ్లుచూపించి, 3 ఏళ్లంటాడు.




కానన్ ష్మిడ్ కు
వేలూరి శివరామశాస్త్రి
అనుసరణం

# పొట్టేలు

కేశవులు ఊళ్లో కల్లా ధనికుడు అతని యిల్లు చాలా అందగా అద్దమల్లే ఉంటుంది. అతడు సాయంకాలం దేవాలయంలోకి పోతూ నౌకరు వెంకన్నను చూచి -"ఎన్నిసార్లు చెప్పినా నీకు లక్ష్యం లేదు. తలుపులన్ని మూసి పెట్టుసుమా! ముఖ్యంగా వీధి గుమ్మం మూసేయ్. లోగడ 'అది ముయ్యి ఇది ముయ్యి' అని నూరు మార్లైనా నీకు చెప్పి ఉంటాను. నీ వెప్పుడూ ఏదీ ముయ్యవ్. ఈసారి మరచిపోకు. తలుపులు మూసుకోకపోతే వచ్చే పోయే వార్లకు మనమే దొంగతనం నేర్పినట్లవుతుంది" అని అంటూ గుడికి వెళ్లాడు.

వెంకన్న గొడ్డూ గోదా కట్టుకున్నాడు, మేత వేసుకున్నాడు, తన మామూలు చొప్పున తలుపులు వేయడం మరచిపోయి నీరు తేవడానికి చెరువుకు వెళ్లాడు. గట్టుమీద నుంచుని వీధి అంతా ఒకసారి పారజూచి-'ఆహా వీధిలో ఒక పిట్ట అయినా లేదు. మా దొర గాలికి బెదురుతాడు.' అని నవ్వుకున్నాడు.

ఇంతలో ఇంకోయింటి నౌకరు చెరువుకు నీళ్లకు వచ్చాడు. వాడూ వీడూ కలిసి ఆమాటలూ ఈ మాటలూ చెప్పుకొంటున్నారు. వీళ్లు ఇల్లా మాటల ధోరణిలో ఉండంగా కేశవుల యింటిముందుకు ఒక పొట్టేలు వచ్చింది. తలుపులు రెండూ బార్లగా తీసి ఉండడంవల్ల మెట్లెక్కి యింట్లోకి వెళ్లి అటూ

ఇటూ చూచింది. దానికి అడ్డు ఏమీ లేదామె, పడకగదిలో ప్రవేశించింది. ఎదురుగుండా నిలువుటద్దం ఒకటి ఉంది. అందులో దానికి ఇంకో పొట్టేలు కనబడ్డది. అది వెంటనే పది అడుగులు వెనక్కి వచ్చి దానికి ఢీ ఇచ్చింది. అద్దం ఫాట్ మని పగిలి పప్పు పప్పు అయిపోయింది.

ఇంతలో నెత్తిమీద బిందె పెట్టుకుని వెంకన్న వచ్చి అంతా చూచి 'అయ్యో' అయ్యో! అని నెత్తికీ నేలకూ కొట్టుకొన్నాడు. వెంకన్న ఎంత ఏడ్చినా మళ్లీ ఆ అద్దం వస్తుందా ?

అప్పుడు కేశవులు దేవళము నుండి ఇంటికి తిరిగివచ్చి అదంతా చూచి వెంకన్నను ఇక తిడితే లాభం లేదని అనుకుని జీతం ఏమీ ఇయ్యకుండా వాణ్ణి బర్తరఫ్ చేసివేశాడు.

వెంకన్నకు చాలా కాలానికిగాని మరి యెవరిపద్దా మళ్లా పనికుదర లేదుగాని- 'తలుపులు వేయిమీ' అని యెవరూ అతనిని ఆజ్ఞాపించవలసిన పని లేకుండాపోయింది.

మంచి చెప్పినఁ జేయమానినవాఁడు
ఇంచు మించుగ సుఖహీనుఁ డేనాఁడు

★

# దుప్పి

హరి పది ఏండ్లవాడై ఉండగా వానితండ్రి అడవిలో తుపాకిదెబ్బతిని చనిపోయాడు. దెబ్బవేసిన వాడు ఇంతవరకూ దొరకలేదు. తల్లిమాత్రం హరిని బాగాసాకి పెద్దవాణ్ణి చేసింది. హరికి ఇప్పుడు ఇరవైయేండ్లు. అతడు ఇప్పుడు తండ్రిపనిలో ప్రవేశించాడు. ఆ తండ్రిపని అడవి కాపలా.

ఒకనాడు హరి తన స్నేహితులతో కలిసి వేటకు వెళ్లి అందమైన ఒక దుప్పిని వెంబడించాడు. అది దొరికింది కాదు. తుపాకి గురిపెట్టి కొట్టాడు. గుండు బారెడెడంగా తప్పిపోయింది. ఒక పొదలోంచి 'అయ్యో చస్తిని' అని ఒక ధ్వని వెంటనే వినవచ్చింది.

హరి గబ గబా అక్కడికి పరుగెత్తాడు. అక్కడ ఒక ముసలివాఁడు నెత్తురుముద్దై మరణవేదన పడుతున్నాడు. అందరూ వానిచుట్టూ మూగారు. హరి చాలా దుఃఖించి వాని పాదాల మీద పడి- 'నేను దుప్పిని వేశాను. పొరపాటున మీకు

తగిలింది. ఎరగక చేసిన తప్పు ఇది. ఈనా తప్పు మన్నించండి' అని వేడుకున్నాడు.

చావబోతున్న ఆ ముసలి— 'నాయనా! నీవు నన్ను బతిమాల నక్కరలేదు! మీ కెవరికీ ఇంతవరకూ తెలియని రహస్యం ఒకటి చెబుతా! నీ తండ్రిని చంపింది నేనే! సరిగ్గా ఇక్కడే! ఈ పొదలోనే! నీవు నన్ను చూస్తున్న ఈ ప్రదేశంలోనే మీ నాయన నెత్తురు ఈ నేలను తడిపి వేసింది! అతని కొడుకువై నీవు ఎరగకుండా తలవని తలంపుగా సరిగా ఆ ప్రదేశంలోనే బదులు తీర్చుకున్నావు! దేముడు సరిగానే చూస్తాడు' అని చెబుతూ ప్రాణాలు వదిలివేశాడు! చుట్టూ మూగిన వారిగుండెలు భయభక్తులతో కరగిపోయినై.

**మర్త్యుఁడా! చెడుపని మానరాయెందు**
**తగ్గ ప్రతిక్రియ దాని వెన్నందు.**

★

# తోడేలు

కన్నయ్య అనే గొల్లకుర్రవాడొకడు అడవిలో మేకలు కాచుకుంటూ ఉండేవాడు. వాడు అబద్ధాలకోరు. అబద్ధాలతో ఇతరులను భయపెట్టి తమాషా చూదామని వాడు 'తోడేల్! తోడేల్! అని అరిచాడు. విన్నవాళ్లు విన్నపాళంగా అన్ని వైపులనుంచీ వచ్చిచూశారు. తోడేలేదీ? అంతటా వెతికారు గాని తోడేలు కనబడక పోవడం వల్ల ఎక్కడివాళ్లక్కడికి వెళ్లిపోయారు. కన్నయ్య చెంగు చాటు చేసుకుని నవ్వుకున్నాడు.

ఆ మర్నాడు వాడు మళ్లా 'తోడేలు! తోడేలు! అని బిగ్గరగా అరిచాడు. పక్కల ఉన్నవాళ్లు కొందరు పరుగెత్తుకొచ్చారుకాని నిన్న వచ్చినంతమంది మాత్రం రాలేదు. వచ్చిన వాళ్లన్నిచోట్ల వెతికి వేసారిపోయారు. తోడే లగపడలేదు! వారందరూ తల ఊపి 'ఈ తడవ మనం వీడి మోసంలో పడొద్దు' అని అనుకొని వెళ్లిపోయారు.

ఆ మర్నాడు నిజంగా ఒక తోడేలు వచ్చింది. కన్నయ్య చూచి—'నిజంగా తోడేలు! నిజంగా తోడేలు. అని చాలా బిగ్గరగా అరచాడు. కాని వాని మాట ఎవరూ నమ్మలేదు.

మేకలమంద ఎగబడి ఊళ్లోకి పారిపోయింది. వాడు మాత్రం తెలివికలవాడు కాకపోవడంవల్ల అక్కడేఉండి అరుస్తుండడంచేత తోడేలునోట్లో పడ్డాడు.

కల్లలతో వేడ్కగను మోసగాని
నిక్కమింతయు నమ్మనేరరెవ్వైని.

★

# కోతి

ఒక వూళ్లో చాలా డబ్బుగల వాడొకడున్నాడు. వాడు చాలా పిసినిగొట్టు! పిల్లికి బిచ్చం వెయ్యడు! కాకికి చేయి విదిలించడు! అతడు ఒకనాడు ఇంటికి తాళం పెట్టుకుని ఊళ్లోకి వెళ్లాడు.

మేడమీాద ఒక గది ఉంది. దాని కిటికీలు తెరచిఉన్నై. అది చూసి ఒక కోతి ఒక కిటికీగుండా ఆ గదిలో ప్రవేశించింది. ఒక పెట్టె దాని కంటబడ్డది. అది తెరిచింది. కాసులూ రూకలూ కనబడ్డై! అది నాట్లను వాసన చూచింది. కొరికి చూచింది. తినడానికి పనికిరావని దానికి తెలిసింది. దోసిళ్లతో తీసి వీధిలోకి విరజిమ్మడం మొదలు పెట్టింది.

వీధిలో జనం ఒకళ్ల నొకళ్లు తోసుకుంటూ ఆ బంగారు కాసులనూ వెండి రూపాయలనూ తీసుకుని పోవడం మొదలు పెట్టారు.

పెట్టెఅంతా ఖాళీ అయింది. ఆ పిసినిగొట్టు అప్పటికి వచ్చాడు. జరుగుతున్నదంతా చూచాడు. వాని ప్రాణాలు లేచిపోయినై. ఆ తిమ్మణ్ణి తిట్టాడు. తిమ్మడు దూళెత్తి పోశాడు, వాడుగూడా తన చేష్టలవల్ల తిమ్మడైపోయాడు. పొరుగింటి పోలయ్య వాని పాట్లన్నీ చూస్తూ—'ఈ కోతి కిటికీలోంచి పడవేసిన ద్రవ్యానికి కొంత అర్థముంది. కాని నీవు పెట్టెలో దాచిన ద్రవ్యానికి మాత్రం ఏమీ అర్థంలేదు. ఎంచేతనంటే నీవూ తినవు, ఇంకొకళ్లకూ పెట్టవు, అని అన్నాడు.

ధనము మంచిదె కాని త్యాగభోగములు
తనరని ధనములు తలయేఱుగములు




## ప్రేమ గొబ్బి

కుముదినీ రాజ్యాన్ని కుణాళుడనే రాజు పాలించుచున్నపుడు ఆయన రాజ్యాన మేదరికులంలో పుట్టింది గొబ్బి.

కుణాళరాజు కొడుకు పేరు ప్రేమ కేసరి.

గొబ్బిని చూచాడు ప్రేమ కేసరి. గొబ్బిపై ఎక్కడలేని ప్రేమ కలిగింది. ఆరాజ్యాన అదివరకు ఎవ్వరూ రాజకుమారులు రాజ వంశంలోతప్ప ఇతర కన్యలను వివాహమాడలేదు. కాని ప్రేమ కేసరి, తన తండ్రివద్దకు పోయి తాను, మేదర కన్యను ప్రేమించానని చెప్పాడు. అప్పుడుతండ్రి కుణాళుడు, రాజునని తాను చనిపోయినప్పుడు అతనే రాజవుతాడనీ, అట్లాంటప్పుడు మేదర బాలికను ఎట్లు సింహాసన మెక్కించ గలడని తిరుగ ప్రశ్న వేశాడు.

“తండ్రీ! నాకదేమీ తెలియదు. నాహృదయంలో గొబ్బి మీద ప్రేమతప్ప వేరేవిషయం ఏమీలేదు. ఆపిల్లనాకు భార్యగా కావలెను” అని బదులుచెప్పాడు ప్రేమ కేసరి.

ఇది దైవాధీనం, తప్పనిసరి అని మనసులో అనుకొని కుణాళుడు మేదర ఇంటిలో ఆదరంగా పెరుగుతున్న గొబ్బికి కబురు పంపాడు.

కబురొక సామంతరాజు తీసుకొని పోయాడు.

కబురు విన్నదిగొబ్బి. “ఆపిల్లవానికి ఏదైనా పనితనం తెలుసునా?” అని అడిగింది.

“ఎందుకూ! రాజకుమారునికి పనితనంతో అవసరమేమీ? అన్నాడు సామంతుడు.

“అతను ఏదైనా పనితనం

రచన:
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్

తప్పక నేర్చుకోవాలి" అన్నది గొబ్బి. పైగా ఈరీతిగా అన్నది. "ప్రతిమానవుడూ ఏదోఒకపని తనం నేర్చుకోవాలి. 'ఉద్యోగం పురుష లక్షణం' అని అంటారు గదా పెద్దలు. అయితే నేను చిన్న దానినైనా దానికన్న దివ్యమైన సూత్రము తెలియ చేస్తాను. ప్రతి ఉద్యోగమూ పురుషునికి లాఖిరీ యేనా? తార్పుడుగాడూ ఉద్యోగుడే. తంథానవాడూ ఉద్యోగుడే తార్కికుడూ ఉద్యోగుడే తంత్రజ్ఞుడూ ఉద్యోగుడే. ఈఉద్యోగాలన్నీ పురుషత్తులేనా. అదిగాదు. పనితనం సత్పురుష లక్షణం. బాలునికు పనితనం నేర్పకుండా పైవిద్యలు నేర్పేతండ్రి మూర్ఖుడు. ఈతత్వం రాజుగారికి తెలియ జేయి."

సామంతుడు తిరిగి కుణాళుని వద్దకుపోయి గొబ్బిపలికిన పలుకులు వినుపించాడు.

కుణాళుడిట్లన్నాడు. "మరల పొమ్ము. ఈవిధంగాచెప్పు. నా కుమారుడునిన్ను మిగుల ప్రేమిస్తున్నాడు. నిన్నే భార్యగా చేసుకుంటాడు. నీవే అతనికి పనితనం నేర్పుము."

సామంతుడు మరల గొబ్బివద్దకుపోయి రాజకుమారుడు నిన్నే ప్రేమిస్తున్నాడు. నిన్నే పెండ్లాడుతాడు. నీవేఅతనికి పనితనం నేర్పవలసినదిగా రాజుకుణాళు డన్నాడని వినిపించాడు.

"ఇంటివద్ద మూడుదినాలు తెలిసినా తెలియక పోయినా మేదరపని నేర్చుకుని నావద్దకు పంపుడు. రాజకుమారుణ్ణి" అన్నది గొబ్బి.

గొబ్బియన్నమాట రాజుకు తెలియజేశాడు సామంతుడు.

గొబ్బి యన్నమాట రాజు పోయి రాజకుమారునకు తెలిపి "ఇప్పటికీ ఆమెయే భార్యకావలెనని కోరుతున్నావా" అని అడిగాడు.

"ఆమెయే నాకు భార్య కావాలి. నేనిదివరకు పనిచేసినవాడనుకాను. అయితే యిప్పుడు మొదలిడుతాను. చిన్న చిన్న ఇండ్లకు కావలసిన చక్కని తడికెల నల్లడం నేర్చుకుంటాను.." అన్నాడు రాజకుమారుడు.

మూడుదినాలు మూల్లులేకుండగా నేర్చుకున్నాడు ప్రేమకేసరి తడికలను అల్లడం. అల్లిన తడికెల



ఒకచోట చక్కని దీపాలు కనబడ్డవి. అచ్చోటపోయి చూడగా పరిశుభ్రంగానూ ప్రకాశమానంగానూఉంది. కాగా ఆహార పదార్థాలు వడ్డిస్తున్నారు కొందరు. తానుగూడ తిందామని కూర్చు

లను గొబ్బివద్దకుపంపి చూపించమన్నాడు.

గొబ్బిచూచింది ప్రేమ కేసరి అల్లిన తడికెలను. హానికిచూపించటానికి తెచ్చిన పురోహితునితో రాజప్రాసాదానికి సరాసరిపోయినది. మర్నాడే రాజకుమారుని వివాహమాడింది.

కొన్నిదినాలు కోలాహలంగా గడిచాయి రాజకుమారునికీ గొబ్బికీ.

ఓనాడు రాజకుమారుడురాత్రి పూట రాజధానిచుట్టూ ఒకసారి పోయివద్దామనుకున్నాడు. పోతూ పోతూండగా డస్సిపోయినాడు.

న్నాడు రాజకుమారుడు.

అసలు ఆ ప్రదేశం దొంగలకూ హంతకులకూ ఆలవాలం. వారంతాజేరి రాజకుమారుని బందీచేసి ఒక హాలులో వేసి వినోదాలాడడం ఆరంభించారు. అచట గొప్పగొప్పవారు చాలా మంచి రాజకుమారుని మాదిరిగానే ఖైదీలైయున్నారు. ఆ హంతకులు లావాటివారిని నరికి సన్నటివారికి పెట్టడం వారికి వినోదం.

అయితే రాజకుమారుడు సుకుమారిగావున సన్నటివాడు. ఒకనాడు ఆ హంతకులనుపిలచి


"నేను చక్కచక్కని తడికెలను అల్లగలను. వానికి రంగులతో చిత్రచిత్రాలుగా పూయగలను. అవి చూడడానికి రాజప్రాసాదపు గోడలవలె కనుబడుతవి. వాని నమ్మితే మీకు వేయి వేయి చొప్పున రాగలదు. నాకు పరికరాలు తెచ్చి ఇయ్యండి" అని అన్నాడు. అట్లే ఆశపడి ఆ హంతకులు వస్తుసామగ్రి అంతా రాజకుమారునికి ఇచ్చారు. చిత్రచిత్రమైన తడికెలనల్లి చిత్రచిత్రమైన రంగులుపూసి వాటిపై చిత్రచిత్రమైన అల్లికలను గుప్తపరిచాడు రాజకుమారుడు. హంతకులను పిలచి: "ఇవి చాల ఖరీదైనవి. వీటిని రాజప్రాసాదానికి తీసుకుని పోయి అమ్మితే చాల ధనం వస్తుంది" అన్నాడు.

అట్లే ఆ తడికెలను ఆ హంతకులు రాజప్రాసాదానికి తెచ్చి రాజుకుణాళునికి చూపించారు. అవి, తప్పిపోయిన తనకుమారునివే యని పనితనంవల్ల గ్రహించాడు కుణాళుడు. వాటిని తన కోడలువద్దకుపంపి చూపించాడు.

గొబ్బి ఆతడికెలను చూచింది. అందులో యేదోసందేశము గుప్తముగా ఉన్నదని గ్రహించింది. తేరిబారచూచింది. గ్రహించింది. కుణాళునితో నిట్లన్నది. "ఇవి మీకుమారుడల్లినవే. వారు ఇన్నినాళ్లూ హంతకుల ఇంటిలో ఖైదీగాయున్నారు. పోయి విడుపించుకునిరండి!"

రాజు కుణాళుడు రాజభటులను హంతకుల ఆవాసమునకు పంపి వారందరిని ఖైదీలనుచేసి రాజకుమారుని రాజప్రాసాదానికి పిలిపించాడు.

రాజకుమారుడు ప్రేమకేసరి సరాసరి గొబ్బిదరికిపోయి చాల వినయంగా "నీవు నా ప్రాణము రక్షించినదానవు. మా ఇంటికి దేవతవు" అని ఆమె నాలింగనము చేసుకున్నాడు. కుణాళుడు మాటలువిని సంతోషించాడు. ఆ నాటినుంచి యీ నాటివరకు ఆరాజ్యంలో సింహాసనంపై చిత్రమైనతడికెనొకదానిని పరుస్తారు.



# పకోడి - జిలేబి

రచన: జన్నారెడ్డి నళిని

వచ్చిందమ్మా వచ్చింది
పకోడిపొట్లం వచ్చింది
ఉల్లీవాసన వేసింది
పాపాయినోరూ ఊరింది

*　*　*

పకోడి ఒకటీ తీసింది
పరపర నమిలి మింగింది
మిరపకాయా-కొరికింది
కెవ్వున పాపాయి-ఏడ్చింది

*　*　*

పకోడి ఒద్దని తిట్టింది
పళ్లెంనేలని కొట్టింది
నోరూకారం వేయంగా
జిలేబివేగం తెమ్మంది.

*　*　*

వచ్చిందమ్మా వచ్చింది
జిలేబిపళ్లెం వచ్చింది
తేనెవాసనా వేసింది
పాపాయినోరూ ఊరింది.

*　*　*

జిలేబి ఒకటీ తీసింది
తీపీ తీపిగ-తిన్నాది
తీపీ తీపీ-జీలేబీ
చుట్టూ చుట్టూ-మిరపాకాయ్!


# చిక్కిపోయిన "అ"

రచన : సీతంరాజు వెంకటేశ్వర్లు

ఒక ఊరిలో సోమన్న అనే బ్రాహ్మణుడు వుంటూ వుండే వాడు. అతనికి ఒక్కడేకొడుకు. వాడిపేరు వెంకటి. వాడు వీధి బడిలో రెండోక్లాసువరకు చదివి మానేశాడు. అందుచేత వాడికి మేష్టార్లు బోర్డుమీద వ్రాసే పెద్ద పెద్ద అక్షరాలు రాయడం చదవడం మాత్రం కొద్దిగా తెలుసు.

వెంకటికి పెళ్లిఅయింది. దసరాకు అత్తవారింటికి వెళ్లడం అదే మొదటిసారి. వెంకటి మావగారికి తోడు వెళ్లేక అర్జెంటు ప్రయాణం తగిలింది. అతను వెళ్లగానే క్షేమంగాచేరినట్లు ఉత్తరం రాస్తానన్నాడు. మావగారు ఊరికి వెళ్లిపోయారు. ఇంక ఇంటికి వెంకటే పెద్ద. మామగారి దగ్గరనుంచి ఒక రోజున ఉత్తరం వచ్చింది. అల్లుడు చదువుకున్న వాడుకదా అని అత్తగారు వెంకటిని ఉత్తరం చదవమనిఇచ్చారు. మరేముంది! వెంకటి ఉత్తరం చూడడంతోనే ఏడవడం మొదలు పెట్టేడు. అల్లుడ్నిచూచి అత్తగారు తక్కిన ఇంటిల్లపాది ఏడవడం మొదలు పెట్టేరు. ఈ ఏడుపు విని ఇరుగు పొరుగువాళ్లు అంతాచేరి ఏమిటి సంగతి అని అడిగేరు. వెంకటి ఆ ఉత్తరం ఒకడికి చదవమని ఇచ్చేడు. వాడు చదివి పంతులు గారు క్షేమంగా చేరినారని వ్రాసేరు అని చెప్పి, వెంకటి దగ్గరకువెళ్లి ఏమీ కారణం లేకుండా ఏందుకు ఏడుస్తూన్నావని అడిగేడు. వెంకటి ఏడుస్తూ "అందరూ క్షేమం" వాక్యంలోని "అ"అక్షరంచూపెట్టి నేను చదువుకునే రోజుల్లో ఇది పెద్దదిగా ఇలాగ "**అ**" వుండేది. ఇప్పుడు తిండిలేక చాలచిక్కిపోయింది అని విచారిస్తున్నానని చెప్పేడు. ఓరి! చవటపెద్దమ్మా! అవి పలకమీద పెద్దవి రాస్తారు అని చెప్పి, వెంకటి తెలివితేటలకు అందరూ నవ్వుకుంటూ వెళ్లిపోయేరు.

దసరా సెలవుల్లో




రచన: వై. వెంకటేశ్వర్లు (మచిలీపట్నం)

రాధాయి స్నేహితులంతా కలసి (సినిమా) బైస్కోపు ఆట ఆడాలని అనుకున్నారు. వాళ్ల నాన్న క్రిందటి సంవత్సరాదికి కొని ఇచ్చిన బైస్కోపు తెచ్చాడు. ఇంకొకడు తను సంపాదించిన ఫిలుము ముక్కలు తెచ్చాడు. వాళ్లనాన్న పాతపద్దు పుస్తకము యొక్క అట్టచింపి తీసికొచ్చాడు. దానిమధ్యన నలు చదరంగా కన్నం చేశాడు ఒకడు. కిటికీకి తగిలించాడు. సినిమాకు పేరు పెట్టవద్దూ? అందుకని "తాళ్ళూరివారి సినిమా" అని నామకరణం చేశారు. ఒకొక్క బలపం టిక్కెట్టు అన్నారు. అద్దము పట్టుకుని ఒకణ్ణి ఎండలో నించోమన్నారు. రాధాయి లోపలినుంచి బొమ్మ పెట్టు అని అరచేడు.

"అదిగో చూడండి వేయి తలల పాముని చితక మతక తొక్కేస్తున్నాడు," ఒరేయి తీశేయిరా, అన్నాడు రాధాయి. అద్దము పట్టుకుని నించున్న వాడితో 'కొంచము ముందుకు రారా, బాగా పడటంలేదు, కొంచెము వెనక్కి వెళ్లు' అన్నాడు, తనూ ఏదో పెద్దపని చేసేస్తున్నట్టు.

కిష్టయ్య 'నేను చెప్తా తానురా' నువ్వు కూర్చోరా అన్నాడు. "ఛీ! నువ్వొద్దు, పోనీ వెళ్ళి అద్దము పుచ్చుకుని నుంచో" అన్నాడు రాధాయి. దొరికిందే చాలు అని బైటకు వెళ్ళాడు. అద్దము పట్టుకుని నించున్నవాడు ఇవ్వనంటే ఇవ్వనని కిష్టయ్యతో దెబ్బలాడుతున్నాడు. అట్లా కలబడడంలో

అద్దము కిందపడి ముక్కలైంది. పోనీ ఇవ్వాల్టికి ఆట ఆపివేద్దామా అన్నాడు రాధాయి. "అట్లా జరుగ కూడదు. అయితే మా డబ్బు మాకిచ్చెయ్యండి" అన్నారు సినిమా చూస్తున్న వాళ్లు.

రాధాయి తెలివి ఉపయోగించవలసిన సమయం వచ్చింది. కాసేపు ఆలోచించి 'సరే అట్లాగే వేదాంకానీ మీరందరూ ఇంకో బలపం ఒక్కొక్కడు ఎక్కువ ఇయ్యాలి' అని చెప్పాడు. మొదట అడ్డుపెట్టినా తర్వాత ఒప్పుకున్నారు. వాళ్ల నాన్న బ్యాటరీలైటు తెచ్చి ఆట ముగించేశాడు. బ్యాటరీ లైటులో ఇంతకుముందు ఎప్పుడు ఎవ్వరూ వెయ్యలేదు కనుక ఆట చాల బాగుందంటే బాగుందన్నారు. ఒకసారి రాధాయి తన తెలివికి సంతోషించాడు. ఇంతలో బ్యాటరీ అయిపోయింది. ఇంకేముంది? మనరాధాయికి చెమటలు పోశాయి. ఒక్కొక్కరే మెల్లిగా జారుకున్నారు. ఎక్కడ నుంచి తీశాడో ఆ సొరుగులోనే పెట్టేశాడు.

సాయంత్రం రాధాయి నాన్న ఆఫీసు నుంచి తిరిగివచ్చాడు. ఇంకేముంది మన రాధాయి బండారం బయటపడింది. తను బ్లాకు మార్కెట్‌లో కొన్న లైటుకదా ఎట్లా వెలుగుతుందో చూశాడు. ఉహూ వెలిగితేగా!

అమ్మ వెనకాలే పిల్లిలాగ కొంగుపట్టుకుని తిరుగుతున్నాడు రాధాయి.

'ఏయి! ఇదిగో ఇల్లారా' అని రాధాయి నాన్న పిల్చాడు.

'ఎందుకండీ పిల్చారు'

'లైటు వెలగడంలేదే, దీన్ని మనవాడు ఏమైనా బాగు చేశాడా?'

"ఏమిటండీ మరీ చోద్యము, ఇంట్లో ఏంజరిగినా వాడిమీదే విరుచుకు పడతారు! బల్బు మాడకూడదా, బ్యాటరీ అయిపోకూడదా"?

"అది కాదే! సంగతేమిటో తెలుసుకుందామని. వాణ్ణి పిలు."

"మీరే పిలవండి. ఇందాకట్నుంచి ఇక్కడే ఉన్నాడు."

'రాధాయి!'

రాధాయి కిక్కురుమనకుండా వచ్చాడు.

'ఏంరా బ్యాటరీ లైటు బాగు చేశినట్టున్నావే'

'ఏంరా మాట్లాడవేం?'

'ఏంచేశావో చెప్పు వెధవా' అని కసిరాడు.

'అది కాదునాన్నా.........'

'అది కాదేమిటి నీ మొహం! చెప్పూ!'

'ఏమిటే మాట మాటకీ అట్లా కసురుతా రెందుకూ? వాణ్ణి చెప్పనివ్వండి'

'సినిమా ఆడుతూంటే అద్దము పగిలింది, మరీ బ్యాటరీ అయిపోయింది.'

అర్థం అయిందిలే! మంచిపని చేశావు!

'అదికాదు నాన్నా మరీ బ్యాటరీ అవకపోతే ఇంకాబాగా ఆడేవాళ్లం. అందరూ చాల బాగుందన్నారు'_అంటూ ఒక్కొక్కమాటే జారవిడిచాడు. వాళ్లి నాన్న అంత కోపంలో ఉన్నవాడు ఫక్కున నవ్వాడు.

[పన్యా లన్నయ్యకు అంకితం]


రీటా తల వెండ్రుకలను పెంచును



రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూదేశ మంతటా దొరకును. సీసా 15 అ.

RITA
HAIR TONIC



# బందరులడ్డూ

రచన: బెజవాడ బాల

ఆ రాత్రి మా నాన్నగారు బందరు నుంచి వస్తూ, బందరు లడ్డూ తెచ్చారు. నేను ఒకలడ్డు పెట్టమని అడిగాను. అడిగితే - రాత్రేమిటి తినేది, రేపు పొద్దున్న తిందువుగాని, పడుకో మన్నారు. ఇష్టం లేకపోయినా పెద్దవాళ్ళ మాట వినాలి. అంచేత ఎలాగో అలాగ మంచందగ్గరికి వెళ్ళి పడుకున్నాను. కాని, నాకు నిద్రపట్టందే! మనసంతా బందరు లడ్డూ మీదే వుంది.

అంతా పడుకున్న తరువాత నేను మెల్లగా లేచి, వంటింట్లోకి వెళ్ళాను. బుట్టచూశాను. ఆనందం పట్టలేక తొందరగా బుట్టలో చెయ్యి పెట్టాను. నాకు అవి బందరు లడ్డూలాగా లేవు. నిప్పుల్లో పెట్టినట్టు చెయ్యి మండు తోంది! ఏమీ తోచక గబగబ వెళ్ళి గంగాళం నీళ్ళలో చెయ్యిముంచే ద్దామని వెళ్తూంటే, తోవలో కాలికి గ్లాసు తగిలింది. ఆవెధవ గ్లాసు చప్పుడికి మా అమ్మా, నాన్నా లేచి వచ్చారు! లైటు వేశారు. మా అమ్మ నాదగ్గరికి వచ్చి "వెధవా! ఈ అర్ధరాత్రి గంగాళంలో చెయ్యి ముంచావేం!" అని నాలుగు చెంప దెబ్బలు కొట్టింది. అప్పుడు గంగాళంలో చూస్తే లెక్కలేనన్ని చీమలు ఆనీళ్లల్లో ఈదుతున్నాయి!

అంటే ఏమిటన్న మాట? బందరు లడ్డులకి చీమలు పట్టె యన్నమాట. మా అమ్మ పరుగెత్తు కెళ్లి చీమల్ని దులపడం మొదలెట్టింది. దొంగతనం చేసి నందుకు నాచేతికి చీమల టపాకాయల పండగ అయింది కదూ?



# చదువు ఎలాగ వస్తుంది?

రచన: కొల్లు వరప్రసాదరావు (జగ్గయ్యపేట)

నేను సరిగా బడికిపోయే వాడిని కాను. బడిఅంటే నాకు తల నొప్పి. పొలాలపడి పారిపోయే వాడిని. మా నాన్నగారు నన్ను పట్టుకొని, వీపుపై రెండుమోది, బడికి పంపించేవారు.

బడికిపోగానే పంతులుగారు తన సొంతపనులు చెప్పేవారు. నేను ఆ పనులు చేయక ఎదిరించే వాడిని. పంతులుగారికి కోపం వచ్చి, మా నాన్నగారితో: "మీ వాడు సరిగా బడికిరాడు; పాఠాలు అప్పగించడు"_అని చెప్పేవారు!

మా నాన్నగారు నన్ను పిలిచి మరీకొట్టేవారు. ఈ పోరు పడ లేక నేను మా పంతులుగారితో ఇలాగ అన్నాను: "పంతులు గారూ! మీరు ఏ పని చెపితే ఆ పని చేస్తానుగాని మా నాన్న గారితో నా మీద చెప్పకండి" అని బ్రతిమాలేను.

ఆ రోజునుంచి పంతులుగారికి నేనంటే ఎంతో ఇష్టం. బడికి వెళ్లకుండా పంతులుగారి ఇంటికెళ్లి పనంతా చేసే వాడిని. పంతులుగారూ మా నాన్నతో ఏమీ చెప్పేవారుకారు. మా నాన్నగారు, నేను ఎంతో బుద్ధిగా బడిలో పాఠాలు చదువుకుంటు న్నాననుకొనేవారు.

ఒకనాడు పంతులుగారు ఎందుకో మా నాన్నగారి దగ్గరి కొచ్చారు. "ఏమండీ! మా అబ్బాయి బాగా చదువు తున్నాడా?" అని నాన్నగారు అడిగారు. "ఓ! మీ వాడు

బడిలో అందరికన్నా ఫస్టు" అని పంతులుగారు అన్నారు.

అప్పుడు నాన్నగారు నన్ను పరీక్ష చేయడానికి ఈ ప్రశ్న వేశారు.

"రావణాసురుడ్ని ఎవరు చంపారురా అబ్బాయీ!"

"నేను చంపలేదండీ" అని నేను జవాబిచ్చాను. . . .

"అవును. వీడు చంపలేదండీ" అని పంతులుగారు నా పక్షం మాట్లాడేరు.

ఇలాగుంటే నాకు చదువు ఎలాగ వస్తుంది?

## నేను పడ్డాను!

నేను 'బాల'కు ఒక కథరాసి పంపాను. 'బాల'ఎప్పుడువస్తుందా అని రోజూ అనుకునే వాణ్ణి.

బాల పుస్తకం తపాలావాడు తెచ్చాడు. మాచెల్లెలు 'బాల' వచ్చింది అని కేకవేసింది.

నేను "నా పేరు అందులో పడింది! పడింది!"అంటూ పరుగెత్తి వీధిలోనికి వెళ్లేను. కాలు జారి దభాలున కింద పడ్డాను.

అప్పుడు అందరూ నన్ను చూచి పకపక నవ్వి, "నీ పేరు పడలేదు కాని నువ్వే పడ్డావు ఎంచక్కా" అని హేళన చేశారు.

సరే! ఈసారి నేను 'బాల'లో పడకపోతే నాపేరు "అబ్బులు" కాదు - అని నేను అన్నాను.

రచన: జయంతి 'అబ్బులు'
(పెద్దాపురం)


## దొంగ లున్నారు!

వెంకన్నది పల్లెటూరు. ఎప్పుడు రైలుబండి ఎక్కి ప్రయాణంచేయ లేదు. ఒకనాడు వెంకన్న రైలులో ప్రయాణం చేయడానికి స్టేషనుకి వచ్చాడు. టిక్కెట్టు కొన్నాడు. బండి వచ్చింది. రైలుపెట్టె ఎక్కబోతూ "దొంగలున్నారుజాగ్రత" అన్న వాక్యం చదివేడు.

అదిచూచి, ఆపెట్టెలోనివాళ్లం దరూ దొంగలే అనుకొని, ఇంకో పెట్టెదగ్గరికి వెళ్లిచూచాడు. అక్కడకూడా అలాగే రాసివుంది. తరువాత, అన్నిపెట్టెలలోనూ ఇలాగే వుండడంచూచి ఆ రైలులోనివారం దరూ దొంగలే అనుకొని ప్రయాణం మానుకున్నాడు.

చూశారా! వెంకన్న ఎంత అమాయకుడో!

రచన: గుండుమల్ల నరసింహస్వామి
(శ్రీకాకుళం)




బాలా!

దీపావళినాడు టపాకాయలు కాలుస్తావుకదూ! చిటపటాలు, సిసింద్రీలు, చిచ్చుబుడ్లు, తారాజువ్వలు, విష్ణు చక్రాలు బలే శబ్దంచేస్తాయి.

దీపావళికి నీకు ఒక కీచుకీచుమని పలికేపిట్టను ఇస్తాను కావాలా? ఈ పిట్టను నువ్వే తయారు చేసుకోవచ్చును. ఈపిట్టతో నువ్వు సరదాగా ఆడుకోవచ్చును.


ముందుగా నువ్వు ఇవి తెచ్చుకో:

1. ఒక దళసరి అట్ట
2. ఒక పలుచని అట్ట
3. ఒక రేకు
4. సన్నని కర్రపుల్లలు
5. దారము

సంపాదన: గుడివాడ వెంకటసుబ్బారావు


(గుంటూరు)

పిట్టను తయారుచేయడం ఎలాగంటే:—మొదట దళసరి అట్టను ఈక్రింది బొమ్మలాగ కత్తిరించాలి.




పెన్సలుతో అట్టమీద పిట్టబొమ్మగీసి, దానిప్రకారం అట్టను జాగ్రత్తగా కత్తిరిస్తే పిట్ట ఆకారంగా వస్తుంది.


తరువాత, పలుచటి అట్టను ఈ క్రిందివిధంగా కత్తిరించాలి.



తరువాత, రేకును ఈ క్రిందివిధంగా రెండు కత్తిరించాలి:




ఇప్పుడు ఏమిచెయ్యాలంటే:—ఒక పుల్లను సన్నముగా చెక్కి, గుండ్రముగా కత్తిరించిన రేకు మధ్య బెజ్జముపెట్టి, అందు ఈపుల్లను పెట్టి, ఊడిపోకుండా అతకాలి. అప్పుడు ఈక్రిందివిధముగా వుంటుంది.




తరువాత, మొదట నువ్వు కత్తిరించిన పిట్ట కడుపుమధ్య ఒక చిన్న గీటుగీసి, అందులోనుంచి, పొడుగుగా కత్తిరించిన రేకును చివర భాగంమాత్రం కొద్దిగా అవతలకు పోనిచ్చి, అంతవరకునొక్కి మడవాలి. అప్పుడు ఆ పిట్ట రెండువైపులా ఈ దిగువ రెండు బొమ్మలలోవలె వుంటుంది.




తరువాత ఏమిటి చేయాలో తెలుసా? కాలులాగ అగుపించు చున్న యీ రేకు దిగువభాగమున, రెండుచుక్కలు పెట్టినచోట, ఇందాక గుండ్రని రేకుకు పెట్టిన పుల్లనిపెట్టి, ఈ రేకును వంచాలి. అప్పుడు దాని ఆకారం ఇలాగుంటుంది:




సరే, ఇంకేముంది? పొడుగుగా కత్తిరించిన పలుచటి అట్టను ఈ క్రిందివిధముగా మధ్యకు మడిచి,



తరువాత, కఱ్ఱపుల్లను కొంచెం చీల్చి, అందులో యీఅట్టను పెట్టి అంటించాలి. అప్పుడు దాని ఆకారం ఇలాగుంటుంది:



ఇప్పుడు ఆపిట్ట వీపుమీద చిన్న కన్నంచేసి, దారం కట్టి; ఆదారంచివరను ఒక కఱ్ఱపుల్లను కట్టాలి. ఇప్పుడు పిట్ట పూర్తిగా తయారయినట్టే:



ఇప్పుడు, ఆదారం చివరనున్న కఱ్ఱపుల్లను పట్టుకొని, గిరగిరా తిప్పితే, పిట్ట కీచుకీచుమని పలుకుతుంది. దానితో ఆడుకో—

బాగుందా బాలా?



# వేడినికొలిచేది



రచన: డి. శ్రీనివాసరావు (మదరాసు)

"ఏది నోరు తెరు" అని నోట్లో గాజుపుల్లను పెట్టాడు డాక్టరు. కొంచెంసేపుఆగి నోట్లో గాజుపుల్లనుతీసి దానికేసి చూసి "జ్వరం వుంది, 100 డిగ్రీలు" అంటాడు. ఎవరికేనా జ్వరం వచ్చినప్పుడు డాక్టరు యిలాఅనడం మీరు వినేవుంటారు. రోగినోట్లోపెట్టిన గాజుపుల్లని ధర్మామీటరు అంటారు. ఈ ధర్మామీటరుతో జ్వరం వున్నదీ లేనిదీ చెప్పవచ్చును. అంతే గాదు! ఎక్కువగా జ్వరంవచ్చిందో లేకతక్కువగా జ్వరంవచ్చిందో కూడా చెప్పవచ్చును.

పదివీశెల వంకాయలు ఒక బుట్టలో వున్నాయి. ఆరువీశెల వంకాయలు యింకో బుట్టలో వున్నాయి. బుట్టలలోవున్న వంకాయలలో ఎక్కువ తక్కువలు వీశెలలో తెలుసుకుంటున్నాము.

ఎల్లయ్య అయిదు అడుగుల ఎత్తువున్నాడు. పుల్లయ్య ఆరుఅడుగుల ఎత్తువున్నాడు. ఇక్కడ పొట్టి పొడుగులు అడుగులలో చెప్పుకుంటున్నాము.

ఒక సీసాలో ఎనిమిది అవున్సుల మందువుంది. మరోసీసాలో ఆరు అవున్సుల మందువుంది. మందు ఎక్కువ తక్కువలు అవున్సులతో అనుకుంటున్నాము.

ఈ విధంగా మనం ప్రతీదానికి ఏదో కొలతపెట్టుకొని మాట్లాడుకుంటాము. వంటిమీదవున్న వేడిని డిగ్రీలలో కొలుస్తారు.

జ్వరం వచ్చిన వాళ్ల వళ్లు ముట్టుకుంటే వేడిగా వుంటుంది.

బాగా జ్వరంవచ్చిన వాళ్ల వళ్లు ముట్టుకుంటే మరీవేడిగా వుంటుంది. వంటిమీాద వేడి ఎక్కువగా వుందంటే జ్వరం ఎక్కువగా వుందన్నమాట. అల్లాగే వంటిమీాద వేడి తక్కువగా వుందంటే జ్వరం తక్కువగా వుందన్నమాట. పూర్వ కాలంలో వైద్యులు రోగిచెయ్యి పట్టుకొని వంటిమీాద ఎంతవేడి వుందో తెలుసుకునే వారు. వంటిమీాద యున్న వేడిని బట్టి జ్వరం వుందో లేదో తెలుసుకునేవారు. ఇప్పటికీ పల్లెటూళ్లలో వైద్యులు చెయ్యిచూసి మందిస్తూ వుంటారు.

ధర్మామీాటరు వంటిమీాద వున్న వేడిని కొలుస్తుంది. ధర్మామీాటరు వేడిని డిగ్రీలలో కొలుస్తుంది.


మామూలుగా ఆరోగ్యంగా వున్నమనిషికి యించుమించు 98 డిగ్రీల వేడి వుంటుంది. మనిషికి వేడిచేసినా లేకపోతే జ్వరం వచ్చినా వంటిమీాదవేడి 98 డిగ్రీల పైన వుంటుందన్నమాట. వంటిమీాద వేడిని సరిగ్గా కొలవడం కోసం డాక్టర్లు ధర్మామీాటరును రోగి నోట్లో పెడతారు.

అసలు ధర్మామీాటరు వేడిని ఎలా కొలుస్తుందో తెలుసా? కాఫీ కాయడానికి గిన్నెలో కాసిన్ని నీళ్లుపోసి కుంపటిమీాద పెడ్తాం. కాస్సేపటికి గిన్నెలో నీళ్లు మరుగుతాయి. గిన్నె కుంపటిమీాద నుంచి తీయకుండా వూరుకుంటే ఏమవుతుందో తెలుసునా? గిన్నెలో నీళ్లు పొంగిపొర్లి గిన్నెలోంచి వలికిపోతాయి. మొదట్లో గిన్నెలో నిండా నీళ్లుపొయ్యలేదు. కాని నీళ్లు వేడి ఎక్కగానే నీళ్లు మరుగుతాయి. గిన్నెలో వున్న నీళ్లు ఎక్కువ అవుతాయి. క్రమంగా గిన్నెఅంతా నీళ్లు పొంగి పొర్లిపోతాయి. చూసారా గమ్మత్తు! గిన్నెలో కొంచంగా వున్న నీళ్లను వేడి చేయగానే గిన్నెడుకన్న ఎక్కువయిపోయాయి! నీళ్లను గనుక వేడి చేసినట్లయితే నీళ్లు ఎక్కువ అవుతాయి. అంటే వేడికి నీళ్లు పెరుగుతాయన్నమాట. ఇలా వేడిచేస్తే


పెరిగేగుణం నీటికేకాదు; పాలకి కూడా వుంది. పాలకేగాదు పాదరసానికిగూడా యిటువంటి గుణం వుంది.

ధర్మామీటరంటే సన్నని గాజుగొట్టం. ఈ గొట్టంలో పాదరసం కొంచెం వెలితిగా పోస్తారు. తర్వాత గొట్టంయొక్క రెండు కన్నాలను పూడ్చివేస్తారు. ధర్మామీటరులో పాదరసం సగానికి వుందనుకోండి గొట్టంలో ఎంతవరకు పాదరసం వుందో గుర్తుపెట్టుకోండి. జ్వరంవచ్చిన మనిషి నోట్లో ధర్మామీటరు పెట్టండి. కాస్సేపటికి జ్వరం వేడివల్ల గొట్టంలోవున్న పాదరసం పెరుగుతుంది. ఇప్పుడు పాదరసం యిదివరకటి గుర్తునుదాటి పైకి పోతుంది. జ్వరం గనుక ఎక్కువగా వున్నట్లయితే పాదరసం ఎక్కువగా పెరుగుతుంది. జ్వరం గనుక తక్కువగా వున్నట్లయితే పాదరసం తక్కువగా పెరుగుతుంది.


అడుగు బద్దమీద చిన్న చిన్న గీతలు ఎల్లా వుంటాయో అల్లాగే చిన్న చిన్న గీతలు ధర్మామీటరు మీద వుంటాయి. అడుగుబద్ద మీదవున్న గీతలని అంగుళాలని పిలుస్తాము. ధర్మామీటరు మీద వున్న గీతలని డిగ్రీలు అని పిలుస్తారు. గాజుగొట్టంలో వున్న పాదరసం మొదట్లోవున్న ఆనవాలును దాటి ఎన్ని గీతలు పెరిగిందో చూసి వాటిని డిగ్రీలలో చెప్పుతారు. ఈ ధర్మామీటరును 1721 వ సంవత్సరములో ఫారెన్‌హీట్ అనే ఆయన కనిపెట్టాడు. ఆయనది ఫ్రాన్సు దేశం. గాలిలో వుండే వేడిని కొలిచేందుకు కూడా రకరకాలయిన ధర్మామీటర్లు వున్నాయి.



# బాకాసురుడు




పిల్లలారా! చూశారా ఆ బాకారాయుణ్ణి! తమాషాకి, ముద్దు పేరుగా "బకాసురుడు" అని అందాం. ఈ బాకాసురుడు సాధారణంగా పార్కుల్లో సాయంత్రం అదేపనిగా బాకా ఊదుతుంటాడు. ఈ బాకాసురుడికి అసలు పేరు ఒకటుంది—చెప్పండి మరి!......



# అఖండ విజయవంతమైన
# మరియొక ఘట్టము

1946 లో

పట్టాలయిన వ్యాపారము .... ఒకకోటి 27 లక్షలు

రెన్యూయల్ ఖర్చులు .... 6½%

అగ్ని తదితరములైన భీమా ఏర్పాట్లుగూడ కలవు. ఇట్టి లక్షణములతో దినదినాభివృద్ధి గాంచుచున్న, యీ భీమాసంస్థ ప్రజావిశ్వాసమును జూరగొనినది.

ఏజన్సీకిగాని, భీమాచేయుటకుగాని, వివరములకై వ్రాయుడు :

## ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్,

హెడ్డాఫీసు — మచిలీపట్టణము

**మా ఇతర ఆఫీసులు :—**

మద్రాసు, కలకత్తా, నాగపూర్, లాహోర్, జంషెడ్పూర్, బర్హంపూర్ (గంజాం); అనంతపూర్, ఎర్నాకులం, శికింద్రాబాద్, బెజవాడ, గుంటూరు, బెంగుళూరు, బొంబాయి, బెల్గాం.

# బాబూజీ-గాలిబుడగ

రచన : ము. శ్రీ. దొడ్డయాచార్య (కాకినాడ)

బాజారుపోయాడు
బాబూజి అంత
గాలి బుడగను కొనియె
బాబూజి యంత
బుడగమూతిని తెచ్చి
నోటిలో పెట్టి
బూరి బుగ్గలతోటి
ఊదాడు గట్టిగా



బుగ్గలు పెరిగాయి
బుడగ పెరిగింది
పాల బుగ్గలు అంత
కంది పోయాయి
బుడగపై బొమ్మలు
పెద్ద వయ్యాయి
బుడగలో గాలికి
వత్తిడీ హెచ్చె
మా బాబు నోటిలో
కెగదన్నె గాలి
ఉక్కిరి బిక్కిరై
ఊరుకోకుండ

హెచ్చిన ఓపికన్
ఊదంగ సాగె
ఊదగా ఊదగా
పెద్దదై పోయె
పెద్దదై పోయింది
పేలి పోయింది !

* * *

ఏడుపూ మొహముతో
మా వాడు వచ్చి
బారు బారని ఏడ్చె
మా వాడు అంత.
"పోతె పోయెను బాబు
దానికే ముంది,
నాలుగూ బుడగలు
నేచేసి ఇస్తా"
అనిచెప్పి నద్దాని
ముక్కలన్ చేసి
నోటితో గాలిని
లోపలకు ఊది.
దారముతో వాటిని
గట్టిగాకట్టి
ఎన్నెన్నొ బుడగలను
చేసి ఇచ్చితిని
కిలకిలా పకపకా
నవ్వుచూ బాబు
ఆటలాడగ వాడు
వేవేగ పోయె.

బాల పాఠకులకు ప్రత్యేకము

33,00,00,000—దేవతలు ముప్పదిమూడు కోట్లు.

# త మా షా !!!

పైసంఖ్య చాల చాల పెద్దది. అయినా యింత పెద్దసంఖ్యను అతిసులభముగా ఒకట్టికంటె చిన్నదిగాచెయ్యవచ్చు. పైసంఖ్యముందు ఒకచిన్నచుక్క వుంచిచూడండి - అప్పుడు ఒకటికంటె చిన్నది. ఇదే తమాషా..........

పైమాదిరిగా మీయింట్లోవార్కి తలదువ్వుకునేటప్పుడు జుట్టువూడుట సంభవిస్తుంటె "హెర్బాకుసుమ్" వాడితే మంచిగుణం యిస్తుంది. చక్కని జుట్టుపెరుగుతుంది. ఇది వనమూలికలచేత—పుష్పములచేత తయారగుటచే తల నెరవకుండా-బట్టతలరాకుండా - చుండ్రుపట్టకుండాచేస్తుంది. జ్ఞాపకశక్తి వృద్ధి చేస్తుంది. ఈదిగువ అడ్రసుకు వ్రాసిన V. P. P. ద్వారామాత్రం పొందగలరు. 4 oz సీసావెల రూ|| 2-9-0. పోస్టేజీ ప్రత్యేకము.

ఒకేసారి ఒకబుడ్డికంటెపంప వీలుపడదు-కారణము తయారు సులభసాధ్యము కాకపోవుటయే!

**HOME REMEDYS**
**Cocanada**




# బిటాకేఫిన్

(తలనొప్పి బిళ్లలు)

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.


తలనొప్పి, పంటినొప్పి, కాళ్లునొప్పి, నిద్రలేకుండుట, కీళ్ళనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టు నొప్పులు, అలసట వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.

**పొట్లం 3 బిళ్లలు 1 అణా.**

స్టాకిస్టులు: దాదా అండ్ కంపెనీ, పి. టి., మద్రాసు.

అన్నిచోట్ల దొరకును.

*Stockists* :—M/S DADHA & CO P. T. MADRAS.
*Manufactured by*—**BOMBAY TABLET MANUFACTURING CO.,**
Post Box No. 2092, BOMBAY 2.




# పాట్నా

పూర్వమొకప్పుడు మన దేశంలో అజాతశత్రుడనే రాజుండేవాడు. ఆయన పాలించే రాజ్యానికి మగధరాజ్యమని పేరు. ఆ మగధ రాజ్యానికి వుత్తరంగా కొన్ని రాజ్యాలుండేవి. వాటిని పాలించే రాజులందరు అజాత శత్రుడికి శత్రువులే !

ఈ రాజ్యాలకు మధ్యగా గంగానది ప్రవహిస్తూండేది. అజాతశత్రుడు మంచి తెలివితేటలు గలవాడని, చాలా బలం గలవాడని, ఆయన చాలా ధనవంతుడని ప్రఖ్యాతిగా వుండేది. కాని ఆయన శత్రువులకితన్ని చూస్తే కోపం. కుళ్లుకునేవారు కూడా ! ఎట్లాగైనా అజాత శత్రుణ్ణి మోసంచేసి, ఓడించి ఆయన రాజ్యాన్ని లాక్కోవాలనుకుంటూండేవారు వాళ్లందరు.

ఈ మాయలన్ని అజాత శత్రుడు తెలుసుకున్నాడు. వాళ్లందరికి బాగాబుద్ధి చెప్పాలనుకొని మంచివుపాయం ఒకటి ఆలోచించ సాగాడు. ఒకనాడిలాగే ఆలోచిస్తు గంగానది వైపెళ్లాడు అజాతశత్రుడు. అట్లా వెళ్లుతుండగా దారిలో అతనికో చిన్నపల్లెటూరు కనిపించింది. గంగానది, శోణానది కలుసుకునే చోట ఆపల్లెటూరుంది. ఆవూళ్లోవాళ్ల నడిగితే, దాని పేరు 'పాటలిగ్రామము' అని చెప్పారు. మరెందుకోగాని పాటలిగ్రామాన్ని చూడంగానే, దానిమీదారాజు కెంతో యిష్టం కలిగింది. ఒక మంచి వుపాయంకూడా తోచిందా రాజుకు. ఆగ్రామానికి దగ్గరలోనే పెద్ద కోటనుగట్టి, అందులో సేనల

ఫిడేలు బాల



చి॥ మామిడిపూడి శ్రీ వత్సల
"నాకు పాటకూడా వచ్చును"

నుంచితే శత్రువులింకేమి చెయ్యలేరుగదా అనుకున్నాడు. కొద్ది రోజుల్లోనే ఎత్తైన రాతిగోడలతో, కోటను, దానిచుట్టూ అగడ్తను కట్టించాడు. అగడ్తంటే లోతైన కాలువ. అది కట్టిస్తూండగా ఒకనాడు గౌతమబుద్ధుడనే మునీశ్వరుడొచ్చిచూచి అదొక గొప్పపట్టణమౌతుందని దీవించి వెళ్లాడు.

కోట పూర్తి కావడంతోటే అందులో సేనలు, బాణాలు, కత్తులు, కఠార్లు, రథాలు, ఏనుగులు, గుర్రాలు ఎన్నో వుంచి పెట్టాడా రాజు. ఈ కోట సంగతి వినేసరికి, ఆశత్రురాజులందరుభయపడి, మగధ రాజ్యంలోకి అడుగు పెడితే ప్రాణాలు పోతాయిరా దేముడా అనుకొని గమ్మున కూర్చున్నారు ఎవరిళ్లలో వాళ్లు. మరి అంతటి బలమైన రాజుతో యుద్ధం చెయ్యగలరా? అప్పటి నుంచి అజాతశత్రుడు హాయిగా రాజ్య మేలుకున్నాడు. తర్వాత కొంతకాలానికి ఆయన కొడుకు, 'ఉదయనుడు' అనే రాజు ఆకోట చుట్టూ బలే బలే మేడలు కట్టించాడు. అదొక పెద్ద నగరమైంది. ఆ నగరానికి "పాటలీపుత్రము" అని పేరు పెట్టాడా రాజు. ఈ నగరానికి, కుసుమపురము, పుష్పపురము అని రెండు చక్కని పేర్లుండేవి. గాని, అందరూ దాన్ని పాటలీపుత్రమనే పిల్చేవారు.

గౌతమ బుద్ధుడు ఇదొక గొప్ప నగరమౌతుందని చెప్పాడుగా! అలాగే జరిగింది. ఆ ఉదయనుడేమో పాటలీపుత్రం చాలా బాగుంటుందని అక్కడికి వచ్చేశాడు. ఆ రోజునించే పాటలీపుత్రం మగధకు రాజధానైంది. మగధకే గాదు, యింకా ఎన్నో రాజ్యాలకిదే రాజధాని. ఇప్పుడు మనదేశానికి ఢిల్లీలాగే అప్పుడు పాటలీపుత్రం మనదేశానికి రాజధాని. ఇక్కడ ఎంతమంది గొప్ప గొప్ప రాజులు రాజ్యం చేశారనుకున్నావ్!

చంద్రగుప్తుడు. అశోకుడు, సముద్ర గుప్తుడు, చంద్రగుప్త విక్రమాది త్యుడు, వీళ్లందరు రాజ్యంచేశారు. అప్పుడీనగరం మన మద్రాసునగర మంత వెద్దదిగా వుండేది. దాన్ని చూడాలని విదేశాలనుంచి చాలా మంది వచ్చేవారు. వచ్చిచూచిన వాళ్లందరు అంత గొప్పనగరం ప్రపంచంలోనే లేదని మెచ్చుకునే వారు.

ఇలాగే యించు మించుగా వెయ్యి సంవత్సలు గడిచాయి. రాజులు, రాజ్యాలు, అన్నినాశ నమైనాయి. అంతగొప్ప పాటలీ పుత్రం గూడా పాడుబడి చివరకో చిన్న వూరైంది. ఆకోటగోడలు, రాజుల మేడలు, అన్నిమట్టిలో పూడిపోయ్యాయి. వాటి చుట్టు, చెట్లు, చేమలు, మొలచి అదొక పెద్ద అడవిగా మారి పోయింది. అక్కడికి పశువులు వెళ్లి మేత మేస్తుండేవి. కొంతకాలానికి ఆ చిన్న వూరి పక్కనే కొంతమంది మళ్లీ, చిన్నచిన్న మేడలు కట్టు కోవడం ప్రారంభించారు. అంతటి మహారాజులుండిన వూరిని వదలి పెట్టగలరా? క్రమ క్రమంగా పాటలీ పుత్రంలాగే అక్కడొక కొత్తపట్నం చాలా ముచ్చటగా

"సీతా—సుబ్బా"



చి॥ పంతంగి సీత, సుబ్రహ్మణ్యం

(బెంగుళూరు)

తయారైంది. ఆకొత్త పట్నానికి 'పాట్నా' అనే కొత్తపేరు గూడా వచ్చింది.

పాట్నానగరం కాశీక్షేత్రానికి తూర్పుగా వుంటుంది. ఈవూళ్లో ఒకచోట ఎంతకట్టడ ముంది. దాన్ని చూస్తే ఏదో పెద్దగుడిగు మాదిరుంటుంది. దానికో చిన్న తలుపు, చివరదాక మెట్లు, వున్నాయి. అదేమిటో తెలుసునా? దాన్ని హిందీ భాషలో 'గోల్ ఘర్' అంటారు. అసలు అదొక వడ్లగాదె. దాంట్లో, వడ్లు గోధు మలు, మొదలైన ధాన్యం పోసి దాచుకోడానికి పూర్వం రాజు లెవరో దాన్ని కట్టించారు. దాంట్లో ఎప్పుడు ఏదో ఒక ధాన్య ముండేది. కరువు కాలంలో ప్రజలెవ్వరు ఆహారం

### ఒద్దు! వెళ్ళొద్దు!



చి|| వారణాశి గోపాలకృష్ణ, అన్నపూర్ణ

---

కొలకు బాధ పడకుండా, దానిలో వుండే ధాన్యాన్ని వుపయోగించుకునేవారు. కరువు కాలంలో కష్టంలేకుండా వుండేది. పూర్వం రాజు లందరు యిలాంటి తెలివైన పనులెన్నో ప్రజల సుఖంకోసం చేసేవారు.

ఒకప్పుడొక రాజు తన గుఱ్ఱం మీద కూర్చుని మెట్లమీద గుఱ్ఱాన్ని నడిపించి గోల్ ఘర్ చివర కెళ్ళి, గుఱ్ఱం మీదనే దిగి వచ్చాడు.

అమృతసార్ లాగే పట్నా గూడా శిక్కుల క్షేత్రం. 'గోవిందసింగ్' అనే శిక్కుల గురువక్కడ జన్మించాడు. వాళ్ళ మత గురువులంటే శిక్కులకు చాలా భక్తి. అందుచేత పాట్నాలో ఆయన జ్ఞాపకార్థం 'హరమందిరము' అనేగుడిని కట్టించారు. ఆగుళ్ళో గోవింద సింగు తొడుక్కున్న చెప్పులజోడు, ఆయన వూగిన వుయ్యాల, వున్నాయి.

పాట్నాకు వెళ్ళితే యివన్నీ చూచి రావాలి. మరో సంగతి మరిచిపోకుసుమా! పాటలీపుత్ర మున్న చోటు ఇక్కడికి చాలా దగ్గర. అక్కడికెళ్ళి, ఆపాడు బడ్డ, మేడలు, కోటగోడలు, చూచి రావాలి. అక్కడి కెళ్ళి అవిచూస్తే దుఃఖం వస్తుంది. ఎంతమందో మహారాజు లక్కడ నివసించాతు గదా! అల్లాంటి చోటు, పెద్ద అడవై పోయింది. అక్కడి కెవ్వరు పోరు. అక్కడో యిల్లు గూడా లేదు. మీరు మీనాన్నలు, తాతలు నివసించిన గ్రామాలు, వాళ్ళు ఆటలాడుకున్న చోట్లు, వాళ్ళునివసించినయిళ్ళు యివన్నీ చూచి వస్తారు కదూ! ఆలాగే మన దేశాన్ని పాలించిన గొప్ప రాజులు నివసించిన స్థలాలకు మనం వెళ్ళి చూచి రావాలి.



# బొమ్మలకొలువు పెట్టలేదు

సీత:—ఏమే కమలా! ఈ సంవత్సరం మీ యింట్లో బొమ్మలకొలువు పెట్టలేదు?

కమల:—అవును. మా అమ్మకి వంట్లో బాగులేదు. అంచేత మానివేశాము.

సీత:—అయితే, మా యింట్లో బొమ్మలకొలువు చూడడానికి కూడా మీ రెవరూ రాలేదేం? నువ్వేనా రాకపోయినావా?

కమల:—నాకూ వంట్లో బాగులేదు. వంట్లో బాగుంటే వద్దామనే అనుకున్నాను.

సీత:—ఏమిటి? మీ కందరికి ఏం జబ్బులు వచ్చాయి?

కమల:—ఏమిటో, అజీర్ణమట. ఇంట్లో అందరికీ కడుపునొప్పి. దసరా మొదటిరోజు ఏదో పిండివంట చేసుకున్నాము. ఆ రోజునుంచీ మా కందరికీ ఇదేబాధ.

సీత:—అదా సంగతి. ఒకసారి మా యింట్లోనూ ఇలాగే అయింది. అప్పటినుంచీ కూరలలోను పచ్చళ్లలోను మంచి యింగువ వాడటం ఆరంభించాము. అప్పటినుంచీ, అజీర్ణపు బాధేలేదు మాకు.

కమల:—మంచి ఇంగువ అంటే ఏది?

సీత:—తిలక్‌మార్కు ఇంగువ.

కమల:—అది ఎక్కడ దొరుకుతుంది?

సీత:—అన్ని కొట్లలోను దొరుకుతుంది. లేదా, **గోపాల్‌జీ చాంపీ అండ్ కో,** 30, గోవిందప్ప నాయక్ వీధి, జి. టి. మదరాసు, వారి వద్ద దొరుకుతుంది.

# గ్రైప్ సిరప్




గ్రైప్ సిరప్ చంటిపిల్లలకు, శిశువులకు బాధలేని, హాయి అయిన విరేచనకారి. పిల్లల ఆరోగ్యాన్ని గురించి కాస్త అనుమానం తగిలితే, ఒక మోతాదు గ్రైప్ సిరప్ యివ్వండి.

ఐ. టి. యల్. ప్రాడక్టు

**తయారు:** మైసూరు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు,
**సెల్లింగ్ ఏజెంట్లు:** బెస్ట్ అండ్ కంపెని, లిమిటెడ్, మద్రాసు.



## ఏడ్చు వారిని నవ్వించును




షికారు వెడదాం వస్తారా?



# ఇద్దరు తాతయ్యలు

రచన : చిట్టి-బాల సోదరులు—ఖర్గపూర్.

మనకు ఉండే తాతయ్యలు రెండు రకాలు. ఒకరు నాన్న గారి నాన్న. రెండోవారు అమ్మ నాన్న. ఇందులో మానాన్నగారి నాన్న మహా చెడ్డవారు. అస్తమానం చదువుకో మంటారు. ఒకగడియ ఐనా ఆడుకోనీరు. ఏ కొంచెం అల్లరి చేసినా పెద్ద కేకలు వేస్తారు. ఒకొక్కప్పుడు మొట్టికాయలు, పిశగుద్దులు, తొడపాశాలు ఇస్తుంటారు. చేతికఱ్ఱా, కంటిజోడూ, కాలి చెప్పులూ అడిగే సరికి ఇవ్వకపోతే ఇల్లు ఎగిరి పోయేటట్టు అరుస్తారు.

ఇక అమ్మగారి నాన్న! వీరు చాల మంచివారు. చదువు కొనక పోయినా ఏమి అనరు. పగలల్లా ఆడినా అడగరు. కోపం ఏమీ చేయరు. ఎంత అల్లరిచేస్తే అంత ఆనందిస్తారు. రోజూపిప్పరమెంట్లు, బిస్కత్తులూ, పండ్లూ, పకోడీలూ, మిఠాయిలూ తెచ్చి ఇస్తుంటారు. ఒకప్పుడు అమ్మగాని మన మీద కసురుకుంటే: "ఎందుకే వాణ్ణి అలా గదమాయిస్తావు? ఇంకా చిన్నపిల్లలు. ఈయీడులో నీవు వీడికి మించిపోయే అల్లరి చేసేదానివి. అప్పుడు నీకు మేము ఈలా కోప్పడే వాళ్ళమా" అని మమ్మల్ని వెనకేసు కొస్తారు.

అయితే నాన్నగారి నాన్న దగ్గర మనకు భయమూ, అమ్మగారి నాన్న దగ్గర భయము లేక పోవడమునకు గల కారణము ఏమిటంటారా? నాన్నగారి నాన్న దగ్గర నాన్నగారే భయపడు తుంటారు. ఇక అమ్మగారి నాన్న దగ్గర అమ్మే భయపడదు. ఇక మనమెందుకు భయపడతాం?

# "ఊరు—పేరు"


బాలా!


మన తెనుగు దేశంలో ఒక్కొక్క ఊరు ఒక్కొక్క దాంట్లో పేరు పొందింది. ఇదుగో చూడు—

వడ్లపూడి నారింజ
నూజివీడు మామిడి
గుంటూరు గోంగూర
అనకాపల్లి జామి
అంబాజీపేట ఆముదం
ఒంగోలు ఎద్దు
బొబ్బిలి పోతు
ద్వారపూడి దొంగ
తిరుపతి మంగలి
తణుకు దాసరి
కడప రాయి
తుని తగువు.
బందరు లడ్డు
చిక్కవోలు తూము
మెడ్రాస్ టోకరా

ఇంకా ఎన్నోఎన్నో వున్నాయి మీకు తెలుస్తే రాయండి.

సంపాదన: "అమ్మాజీ విజయ కిరీటి"
డదవోలు)






అనువాదం: దీవి శరత్‌కుమార్ (చీరాల)

## తాడు దొంగ!

చైనా దేశంలో పూర్వం ఎవరేనా దొంగతనం చేస్తే ఆదొంగ మెడకు ఒకపెద్ద బండ కట్టి వీధిలో విడిచి పెడతారు.

ఒక దొంగను ఒకడు ఇలా ప్రశ్నిస్తున్నాడు. "నీ మెడకు బండను ఎందుకు కట్టేరు?"

"అబ్బె! నేనేమీ తప్పుచేయ లేదు. రోడ్డుమీద ఒక త్రాడు అగుపడింది. దాన్ని తీసినందుకు నన్ను ఇలాగ శిక్షించారు."

"రోడ్డుమీద వున్న త్రాడును తీసినంత మాత్రాన ఇంతగా శిక్షిస్తారా?" అని ప్రశ్న వేయగా-

"ఆ త్రాడు చివరన ఒకయెద్దు కట్టియున్నది లెండి. అని ఆదొంగ బదులు చెప్పాడు.

---

## గడ్డి సిపాయిలు

చైనా దేశంలో వున్న "ఘూ" రాజ్యానికి, "ఛీ" రాజ్యానికీ మధ్య ఒకప్పుడు ఘోరయుద్ధం జరిగింది. విల్లులతోటే, బాణాల తోటే యుద్ధం చేస్తున్నారు.

అలాగ యుద్ధం జరుగుతుండగా "ఘూ" దేశం సేనాధిపతి దగ్గరున్న బాణాలన్నీ అయిపోయాయి! "ఛీ" దేశం సేనాధిపతి దగ్గర ఇంకా చాలా బాణాలువున్నాయి. ఎలాగ? ...."ఛీ" దేశం సేనాధిపతి యొద్ద నుంచి ఆబాణాలు ఎలాగో అలాగ "ఘూ" దేశం సేనాధిపతి సంపాదించాలి; లేకపోతే యుద్ధం చేయడం ఎట్లా?

అందుకోసం "ఘూ" సేనాపతి ఒక ఎత్తుపన్నేడు.



బళ్లతో ఎండు గడ్డిని తెప్పించాడు. రహస్యంగా గడ్డితో సైనికులు మాదిరిగా తయారు చేయించి, ఆగడ్డి సిపాయిలను వరుసగా నిలుచో బెట్టాడు.

“ఛీ” దేశం సేనాధిపతి ఆ సిపాయిలనుచూచి, శత్రువు లొస్తున్నారని, వాటిమీదికి జోరుగా బాణాలను వేయించాడు.

ఆ బాణాలు గడ్డిసైనికుల ఒంటికి గుచ్చుకున్నాయి. “ఛూ” సేనాధిపతి ఆబాణాలన్నిటిని ఏరుకొని, వాటితో యుద్ధంచేసి “ఛీ” సేనాధిపతిని ఓడించాడు! చూశారా! సేనాధిపతి తెలివితేటలు!

---

## ఎన్నేళ్లు?

చీనా దేశంలో పెళ్లి అయిందాకా పెళ్లికొడుకు పెళ్లికూతుర్ని చూడకూడదు. అది అక్కడి ఆచారం.

ఒకపెళ్లికొడుకు పెళ్లి అయిందాకా తరువాత పెళ్లికూతుర్ని చూశాడు. ఆపెళ్లికూతురు వయస్సు, పిల్లవైపువారు చెప్పిన దాని కంటే కొంచెం ఎక్కువగా ఉన్నట్లు అతడికి తోచింది.

“నీవయస్సెంత?” అని పెళ్లికొడుకు పెళ్లికూతుర్ని అడిగాడు.

“నలభై అయిదేళ్ల”ని పెళ్లికూతురు జవాబు చెప్పింది.

"మీ వాళ్లు 38 ఏళ్లని చెప్పారే!" - అని పెళ్లికొడుకు అన్నాడు..

"కాదు. నిజంగా నాకు 54 ఏళ్లు" అని జవాబు చెప్పింది.

పెళ్లికొడుక్కి ఇంకా సందేహం వేసి, దాని అసలు వయస్సెంతో తెలుసు కుందామని నిశ్చయం చేసుకున్నాడు.

ఆమర్నాడు పెళ్లి కూతురు వంటింట్లో వున్నప్పుడు పెళ్లి కొడుకు వెళ్లి ఇలా అన్నాడు.

"జానా! ఇదుగో! చూడూ! ఉప్పు జాడీ మీదమూత వేశావా? లేదా? లేకపోతే ఎలుకలు ఉప్పు తినేస్తాయి!"

అప్పుడు పెళ్లి కూతురు: "ఇదేమి చోద్యమండీ! నాకు అరవై ఎని మిది ఏళ్లు వచ్చాయి గాని, ఎలు కలు ఉప్పుతినడం ఎన్నడూ ఎర గను!" అంది ఆవిడ!

దానితో బయలు పడింది ఆవిడ వయస్సు!

---

# పన్నులు

పూర్వం చీనాదేశంలో ఒక రాజువుండేవాడు. ఆరాజు, తన దేశంలోకి ఇతర దేశాలనుంచి దిగుమతి అయేవస్తువు లన్నిటిమీదా ఎక్కువగా పన్నులు వేస్తువుండే వాడు. ప్రజలు ఆ పన్నులు కట్ట లేక బాధపడుతూండేవారు. మంత్రితో తమ కష్టాలు చెప్పు కున్నారు.

ఒకనాడు, రాజు, మంత్రి షికారు వెళ్తూవుండగా పెద్దమేఘం వేసింది. అప్పుడు రాజు "ఆకా శంలో నల్లమబ్బులున్నాయి. వర్షం కురుస్తుంది. తడిసిపోతాం. పద, పద, కోటలోకి పోదాం!" అన్నాడు.

మంత్రి అప్పుడు "మహారాజ్! ఈ మేఘాలు మనదేశంమీదికి వర్షాలు కురిపించవులెండి" అని అన్నాడు.

"నీ కెలా తెలుసు?" అని రాజు అడిగాడు.

"మహారాజ్! మన దేశం మీదికి వర్షం దిగుమతి అయితే ఎంతో ఎక్కువగా పన్నులు కట్టుకోవాలని అవి భయపడి అవి పారిపోతున్నాయి"—అని మంత్రి బదులు చెప్పాడు.

రాజు ఆ మాటలకు సిగ్గు తెచ్చుకొని, రాజ్యంలో పన్నులు తగ్గించాడు.

---

## ఉడుత ప్రయత్నం

బుద్ధుడు గురించి ఒక కథ. బుద్ధుడు మోక్షంకోసం తపస్సు చేశాడు. తపస్సు చేసిచేసి విసుగెత్తాడు. తపస్సుమాని వెళ్లిపోతున్నాడు.

తోవలో ఒక చెరువు ఒడ్డున ఒక ఉడుత అగుపడింది. అది నీళ్లల్లో మునిగి, వొడ్డుకివచ్చి తోకను దులుపుకొని మళ్లీ నీళ్లల్లో మునిగి, మళ్లీ వొడ్డుకి వచ్చి తోకను దులుపుకుంటోంది.

"ఉడుతా! నీ వెందుకు ఇలా చేస్తున్నావు?" అని బుద్ధుడు అడిగాడు.

"ఈ చెరువులోని నీళ్లను తోడి పారబోస్తున్నాను"—అని అంది ఉడుత.

"నువ్వు ఇలాగ ఎన్ని రోజులు చేసినా ఇంతపెద్ద చెరువులోవున్న నీళ్లన్నీ తోడగలవా?" అని బుద్ధుడడిగాడు.

"చెరువు చాలాపెద్దది కావచ్చును. నా ప్రయత్నం ఎంతో తక్కువ కావచ్చును. అయినా నా శక్తికొద్ది ప్రయత్నిస్తాను. ఏమైనాసరే నిరుత్సాహపడి నా ప్రయత్నం మాత్రం నేను మానను."—అని అంది.

బుద్ధుడు ఉడుతచెప్పిన పాఠం విని తిరిగి తన తపస్సు ప్రారంభించాడట.



## వారాల పాట

రచన : ఎ. దొరస్వామి

ఆది దేముడు
సోమ వాడలో
మంగళ్ల పూజతో
బుధ వర్గాలతో
గురు దేవులతో
శుక్ర ఆచార్యుని
శని గ్రహపీడకు
శాంతి చేసెనని
బాలకు తెలిసి - ప్రచురించంగా
బాల పాఠకులు - బలే బలంటూ
బాల సంచికను-పై బడికొనిరి!

---

## బారసాల

భీమక్రోసు పాలెంలో
భావరాజు
భీమరాజు
బావగారింట్లో
బాల
బారసాల కనుక
భోజనానికి రావాలండోయ్!
భోజరాజు
బావగారూ!

పిలుపు : ఉద్దగిరి వెంకటేశ్వరరావు
(కడుపూరు)


## తల్లీ — పిల్లా

పాపలు

ఎండుగాను
పీలగాను
ఎందుకు వుంటారు?
తల్లులు బలంలేకుండా
జబ్బువారైతే
వారికి పుట్టిన పిల్లలు కూడా
ఆలాగే వుంటారు.

స్త్రీల జబ్బులకు మంచి
మందు ఏదంటే—

# లోధ్ర

ఈ పేరు అందరూ విన్నదే-
అయినా దీనిని గురించి మీ
అమ్మతో చెప్పండి.

"లోధ్ర" దొరికేచోటు:

కేసరీ కుటీరము లిమిటెడ్.
రాయపేట - మదరాసు 14.

దోబూచీ!



చి॥ విరియాల శేషు

(బాపట్ల)

రా! ఆడుకుందాం!



చి॥ మద్దూరి నాగభూషణరావు

(రాజమండ్రి)

అడ్డాడ బాల కాంగ్రెస్ సంఘం



ఆగస్టు 15 పతాకోత్సవం నాడు తీసిన చిత్రం

# మంచి మార్కులు!!!

తండ్రి : ఏమండీ మేష్టారుగారూ! మా అబ్బాయి రోజూ ఎంతో శ్రద్ధగా పాఠాలు చదువుతాడు. పరీక్షలో అన్ని ప్రశ్నలూ బాగారాశాడట. కాని ఇదేమిటీ ఇంత తక్కువ మార్కులు ఇచ్చారు?

మేష్టారు : నేనేంచేసేదండీ? అది మీ అబ్బాయి రాత!

తండ్రి : అదేమిటండీ! మా అబ్బాయి బాగానే రాస్తాడే?

మేష్టారు : ఇదుగో చూడండి మీ అబ్బాయి ఆన్సరు కాగితాలు, చేవ్రాత ఎలాగుందో!

తండ్రి : అవునండీ - సిరా ముద్దలు ముద్దలుగాను అక్షరాలు కోడిబరికినట్లుగాను అసహ్యంగా వున్నాయి.

మేష్టారు : చవకరకం సిరాలు వాడితే అక్షరాలు ఇలాగే ఏడుస్తాయండీ!




తండ్రి : అయితే మంచి సిరా ఏది?

మేష్టారు : జాబ్కో ఫౌంట్ ఇంక్ తో రాస్తే ముత్యాల్లాంటి అక్షరాలు వస్తాయి. అది వాడిచూడండి.

తండ్రి : చిత్తం.

## జయభారతం కంపెనీ

మదరాసు — బెంగళూరు — ఎర్నాకుళం

"గాలియాత" గ్రంధకర్తగారి

# మధుచూర్ణ

మధుమేహము, అతిమూత్రములకు.

# ఋతుచూర్ణ

ఋతు వ్యాధులకు.

20 రోజులకు. 5. తు. పాకెట్టు. 2-12-0

"గాలియాత" గ్రంధకర్తగారి

# దివ్యచూర్ణాలు

మొండివ్యాధులనుఖండించును

యోగి. యస్. వి. ఆచార్య.
సింగరాయకొండ, నెల్లూరు జిల్లా.

ఆంధ్రదేశమునందు ముఖ్య
నగరములలో ఏజంట్లు గలరు

ENAMEL BOARDS
means
better display
&
better business

PERMANENT
CHARMING

MADRAS ENAMEL WORKS LTD.
65 SYDENHAMS ROAD . . . MADRAS



పసందైనవి

పుష్టికరమైనవి

సావరిన్ స్వీట్సులో రుచిగలవి

ముఖ్యమైన మూడు లక్షణాలున్నవి. (1) మధురమైన రుచి. (2) పుష్టినివ్వటంలో మంచివి. (3) పరిశుభ్రతలో లోపంలేదు. సావరిన్ స్వీట్సు అనే పేరు జ్ఞాపకం ఉంచుకోవండి.

దేశమంతా
ఆదరించ
బడినవి.



# సావరిన్ స్వీట్సు

కె. సి. పి. తయారీ

KBK 376

# బాలసంఘాలు

బాలసంఘాలు చాలమంది ప్రతి వూళ్లోనూ పెట్టి పని చేస్తున్నందుకు "బాల" జేజేలు. ఈనెల వచ్చిన బాల సంఘాల వార్తలు ఇవిగో-

## ఆంధ్ర బాలబాలికా సంఘం' చాకలిపేట (చెన్నపురి:)

ఈసంఘము 10-10-47 న సమావేశ మైంది. బి. భాస్కరరావు, ఇ. వి. కృష్ణయ్య కార్యదర్శులుగా వున్నారు. కె. వి. మన్నారు జాతీయ గీతములను పాడారు. ప్రతినెల పిల్లల పత్రికలను తెప్పించుటకు, ఆట పాట నాటికలను జరుపుటకు తీర్మానించిరి.

## కాటపేరి జైహింద్ బాల సంఘం:

సరస్వతి పూజాదినమున యీసంఘం తెరువ బడింది. బాలభాస్కర నాట్య మండలివారు "స్వరాజ్యలక్ష్మి" అను నాటకం వేశారు. క్రిష్ణమూర్తి, హనుమంతరావు, రమణగార్లు బాగా నటించారు. M. లక్ష్మీనారాయణరావుగారు ఉపన్యశించారు. V. M. వెంకటరమణరావుగారు అధ్యక్షత వహించారు.

—ఎస్. కృష్ణవేణి.

## జలుమూరు విజ్ఞాన బాలసమాజము

అక్టోబరు 2 తేదీని గాంధి జయంతి ఉత్సవము జరిపారు. సాయంత్రం సభలో "బాపూజీ" జీవిత చరిత్ర గురించి చక్కని ఉపన్యాసములు జరిగాయి. క్రమ శిక్షణ, హిందీ ప్రాముఖ్యత గురించి అధ్యక్షులు ఆఖరికి మాట్లాడేరు. సభజయప్రదంగా ముగిసింది.

## వరహాపురం బాలసంఘం:

శ్రీరామా హిందూ ఎలిమెంటరీ పాఠశాలలో అక్టోబరు 15 తేదీని యీసంఘం పెట్టబడింది. బాలపత్రికలు, పుస్తకములు తెచ్చుటకు తీర్మానించిరి.

## హిందూ బాలసంఘం: శ్రీగాకుళం

మాసంఘం వృద్ధిలోకి వస్తూంది. ఈసారి ఒకపోటీ పెట్టాము. నవ్వుపుట్టించే చిన్న కథను రాసి, మీలో ఎవరైనా, 15 సం॥ లోపువారు, నవంబరు 25 తేదీలోపుగా అందేటట్టు పంపాలి. ఎవరిది బాగుంటే వారికి డిశంబరు "బాల" బహుమానం. కార్యదర్శి, హింద్ బాల సంఘం, రవీహాలు; కోటీవీధి, శ్రీకాకుళం అని వ్రాయండి.

## పీరులపాడు గ్రామ బాల సంఘం:

దసరా ఆటపోటీలు జరిగాయి. 24 తేదీ రాత్రి కామ్రేడ్ నాగేశ్వరరావు అధ్యక్షతను సభ జరిగింది. కామ్రేడ్ వి. నారాయణరావుగారు సోవియట్ ప్రభుత్వంలో తలిదండ్రులు పిల్లలయెడల తీసుకుంటున్న శ్రద్ధను గురించి మాట్లాడేరు. ఆటపోటీలలో గెలుపొందిన వారికి బహుమతు లివ్వబడెను.

## ముత్తుపల్లి బాల సంఘం:

దసరా నవమి, దశమి రోజుల్లో యీసభవారు మహోత్సవాలు జరిపారు.

ఆటపోటీలు, బహిరంగసభ జరిగాయి. "బొమ్మలోయ్ బొమ్మలు" అను రేడియో పిల్లల నాటిక వేశారు. కవిరత్న గుడిమెళ్ల రామానుజాచార్యులుగారు పద్యాలతో ఉపన్యసించారు. సుమారు 250 మంది హాజరయ్యారు.

### నేతాజీ బాల సంఘం (గుంటూరు)

గాంధీజయంతి చేశారు. ఈసంఘము పెద్దది అగుటచే ఇంకో ఉపసంఘం "ఛత్రపతి బాలసంఘము" పెట్టినారు. ప్రతి సాయంకాలం ఆటలు, పాటలు జరుగుతాయి. చాలా ఉత్సాహంగా యీసంఘాలు పనిచేస్తున్నాయి.

### సుబాస్‌బోస్ బాల సంఘం (వాల్తేరు):

అక్టోబరు 12 తేదీని పెద్దసభజరిగింది. ఆట పోటీలలో గెలిచిన వెంకట్రావు, ప్రకాశరావు, సన్యాశిరావు, సంజీవరావు, హరప్రసాదరావు గార్లకు బహుమతులు, A. వెంకట్రావుగారిచే ఇయ్యబడెను. అధ్యక్షులు పి. హరినాధ్ గారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన యీనూతన దీపావళికి మా నూతన కాతాదార్లకు
శ్రేయోభిలాషులకు మాహృదయపూర్వకాభినందనలు

సహజ సౌందర్యమునిచ్చు రాజాబ్రాండ్ గాజులు, 10 సం॥ గ్యారంటీ.

అమూల్య లోహముమీద అసలు బంగారురేకను వేడివల్ల అంటించిన రేకు తీగెలతో తయారుచేయబడినవి. అట్లు కాదని నిరూపించువార్కి రూ. 500 బహుమానం యివ్వబడును.

గాంధి, నెహ్రూ, సుభాస్, కృష్ణ, సాయిబాబా ఫోటోవుంగరం 1 కి 3-2-0

| | | |
|---|---|---|
| శంఖహారం | 24" | ,, 8-0-0 |
| నల్లపూసలదండ | 18" | ,, 7-8-0 |
| బేబిచైను | 18" | ,, 5-0-0 |

వలయువార్కి అన్ని ఆభరణములుగల క్యాటలాగు పంపబడును.




యితర వివరములకు:

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ, (రిజిష్టర్డు)

రాజాబిల్డింగ్స్. రాజుపేట, మచిలీపట్నం (INDIA)

# అమృతాంజనము

అమృతాంజనము వాడవేమి ?
నీదు - ఆదివ్యాధుల బాయవేమి ;

1 ప్రతిషాపునందది, సులభముగ చిక్కును
ఎటువంటినొప్పిని తృటిలోన నొక్కును
మితమైన వెలయనుచు మిగులపేరెక్కెను
తతఖ్యాతితోడ సంతతము అదిచొక్కును ||అమృ||

2 తలనొప్పి దానివాసనగొని తొలగును
కీళ్లనొప్పులు దానికీ వెఱగితొలగును
పడిశములు దానిసంపర్కమున బఱచును
జలుబు రొంపలు దానిచాయగని వెఱచును ||అమృ||

3 ఆరోగ్యమున తేరి ఐశ్వర్యమున మీరి,
దేశీయ జాతీయ స్వాతంత్ర్యమునుగోరి,
పోరాడుచుండు వీరులకు, ఉద్యోగులకు,
కూరిమిని గూర్చగల సారమని తెలిసికొని ||అమృ||

4 అమృతాంజనం బవసరములేని దేహంబు
జగతిలో లేదనుచు చాటుప్రతిగేహంబు
విడువుమయ్యా ఇంక వెడగుసందేహంబు,
తడబడకపిదప సంగ్రహముంచు వేగంబు ||అమృ||

గరిమెళ్ల సత్యనారాయణ, బి. ఎ.

# నేస్తాలు

"బాల" నేస్తాలు ఉత్తర ప్రత్యుత్తరాలు సరదాగా జరుపుతున్నారని తెలియుచున్నందులకు చాలా సంతోషము. ఇదిగో యీ బాలలకు నేస్తాలు కావాలి. ఉత్తరాలు రాయండి—నేస్తాలన్నయ్య.

శ్రీరంగం బాలాత్రిపురసుందరి c/o శ్రీరంగం యజ్ఞనారాయణగారు, లాండు ఎక్విజిషన్ ఆఫీసర్, జయపురం(కోరాపుట్టిజిల్లా): హార్మోనియం, సంగీతం వచ్చిన నేస్తాలు కావాలి.

❋

ఆర్. బి. రాజారావు (12॥సం)c/o మారుతీ ట్రేడింగ్ కంపెనీ, గాంధీచౌక్, తెనాలి; నాటకాల సరదాగల నేస్తాలు కావాలి.

❋

కొప్పర్తి గోపాలరావు(10॥సం)c/o కె. నారాయణమూర్తి & సన్సు, ఆకివీడు: బాగా ఆటలూ, పాటలూ వచ్చిన నేస్తాలు కావాలి.

❋

డి. యల్. సత్యవతీదేవి(14॥సం)c/o డి. యల్. శెట్టిగారు. అడ్వొకేటు, తేరు వీధి, బళ్లారి: హార్మోనియం, ఫిడేలు వచ్చును. నవలలు చదవడం, కథలు రాయడం సరదా. ఇటువంటి నేస్తాలు కావాలి.

❋

వల్లంపాటి కనకరత్నం(11)c/o వి. కామరాజు, పార్వతీపురము: సంగీతం, వీణవచ్చును. ఇవివచ్చిన నేస్తం కావాలి.

❋

చల్లా సత్యనారాయణశర్మ(15)భీమలాపురము, వయా పాలకొండ: కథలు రాయడం, రాజకీయాలు, సినీమా విషయాలు తెలిసిన నేస్తం కావాలి.

❋

ఎస్. వి. హనుమంతరావు(14)c/o S. V. రంగారావుగారు, సింగరాజువారి వీధి, (పార్కుఎదుట) నెల్లూరు: రాజకీయాలు నాకుఇష్టం. ఆ విషయాలురానే నేస్తం కావాలి.

❋

వాసిరెడ్డి దుర్గాప్రసాదు(11), శ్రీ తిలక్ జాతీయ పాఠశాల, వీరులపాడు పోష్టు; ఉత్తరాలు రాయడం బలేసరదా. నేస్తాలు కావాలి.

❋

సి. ఏ. పాండురంగారావు,(14) సి. కె. ఏ. నాయుడుగారు, అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సయిజ్, సామర్లకోట: స్టాంపులు, అగ్గిపెట్టె బొమ్మలు చేర్చే నేస్తం కావాలి.

❋

సాలూరు

1. మీసాల నరసింగరావు, (15)4వ ఫారం; B. H స్కూలు: లెక్కలుబాగా చేసే నేస్తాలు కావాలి.

2. M. సరోజినీబాయి (9), లలితా వైద్య శాల, పెద్దబజారు: వీణతెలిసిన నేస్తాలు కావాలి.

3. K సూర్యకాంతమ్మ (8) c/o కె. వెంకటనరసయ్య నాయుడు, మెయిన్ రోడ్డు; పాటనేస్తాలు కావాలి.

❋

జి. చంపకం c/o డాక్టర్ జి. రంగ నాయకమ్మ, గవర్నరుపేట, బెజవాడ: సినిమాసరదాగల నేస్తం కావాలి.

❋

కె. వి. హెచ్. ఎస్. భరద్వాజ్ (14)c/o కె. వి. సుబ్బాశాస్త్రి, ప్లీడరు, అనంతపురం: కథలు వ్రాయగల నేస్తాలు కావాలి.

❋

టి. లలితా రాజ్యలక్ష్మి c/o టి. ఆర్. కె. శర్మగారు, పోస్టల్ క్లార్కు; గాంధీ నగర్, బెజవాడ: హిందీవచ్చిన నేస్తాలు కావాలి.

❋

పి. రామకృష్ణ పట్నాయిక్ c/o పి. శకుంతలా పట్నాయిక్, భోగులవీధి, బరంపురం: క్రికెట్టుబొమ్మలు, తపాలా బిళ్లలు కూడబెట్టు నేస్తాలు కావాలి.

❋

జే. దయాయాకర్ c/o కెప్టన్ జె. కె. పట్నాయిక్ కోటవీధి, పర్లాకిమిడి: చిన్నచిన్న మొక్కలు పెంచుట, విత్తనాలు సంపాదించుట చాలాఇష్టం: ఇటు వంటి ఇష్టంగల నేస్తాలు కావాలి.

❋

జి. గోపాలస్వామి(11) c/o జి. నర సింహస్వామి, హెడ్ క్లార్కు, పి. డబ్లు. డి. ఆఫీసు, శ్రీకాకుళం: తనయీడుజోడు IV form నేస్తాలు కావాలి.

❋

వి. చిరంజీవి(11)c/o వి. కామేశ్వర రావుగారు మైనర్ యిరిగేషన్ సూపర్ వైజర్, అనంతపురం: పాటలు, వీణ, భరతనాట్యం బాగా వచ్చును ఇటువంటి నేస్తాలు కావాలి.

❋

పి. వినయమోహన్ (7), పి. కృష్ణ మోహన్ (14), 16, జోన్సువీధి, చెన్న పురి 1: స్టాంపులు పోగుచేయునేస్తాలు వైఇద్దరికీ కావాలి.

❋

విజయనగరం

1. బుచ్చిబాబులు c/o బి. నరసింహ స్వామి; రిటైర్డు హెల్తాఫీసరు, కానుకుర్తి వారివీధి: ఇంగ్లీషు అక్షరములు బాగా పెయింట్ చేయగల నేస్తాలుకావాలి.

2. ఢిల్లీ శ్రీనివాసరావు c/o ఢిల్లీ రామారావు, కార్యదర్శి, కస్తూర్బాస్మారక పఠనమందిరం, కస్పా: నేను అడిగే ప్రశ్నలకు జవాబులు, నతితోకథలు, ఉత్తరాలురాసే నేస్తాలుకావాలి.

3. బచ్చు రంగనాయకమ్మ (12) c/o బి. గోపాలస్వామి, కానుకుర్తివారివీధి: పాటా, కుట్టూవచ్చిన నేస్తాలుకావాలి.

కొం. కోటిలింగం (10), గారీనిలయం, బ్రాడిపేట గుంటూరు: బాగా గోలీలు ఆడగలిగే నేస్తాలు కావాలి!

ఉన్నవ సరస్వతమ్మ c/o ఉ॥ బ్రహ్మానందరావు, మెయిన్ రోడ్, ఛత్రపురం (గంజాం): బాగా వీణవాయించే నేస్తం కావాలి.

విశాఖపట్టణం

బూదూరి రంగాచారి బి. ధర్మారావు: తమ్ముళ్లూ! మీకు కావలసిన నేస్తం అక్టోబరు బాలలో వున్నాడు. కె. వెంకటరమణ (వాల్తేరు) చిరునామాకు రాయి.

వురిటి సంజీవరావు (10); కె.ధర్మావతి (15); వి. జోగిప్రసాదరావు c/o వురిటి ఉదయాచలం, అల్లిపురం: వీళ్లకి ఆటలూ, ఫీడేలు, చిక్కుప్రశ్నల నేస్తాలు కావాలి.

ఆ. వెంకట్రావు c/o పి. ప్రకాశరావు, శ్రీరామపురం, వాల్తేరు: లెక్చర్లు కొట్టే నేస్తాలు కావాలి.

పి. ఆర్. శంకరరావు: ఈ సంచికలోనే ఆటలు ఆడే నేస్తాలున్నారు. వారికి రాయి.

ఎ. వెంకట్రావు; శ్రీనివాస భద్ర శాస్త్రి, P.S.H.K.V. ప్రసాద్, వి. కాశీనాథ్. హరప్రసాదరావ్ పట్నాయిక్—మీకు కావలసిన నేస్తాలు యీ సంచికలోనే యడ్రసులున్నాయి. ఉత్తరాలు రాయండి.

(మిగిలినవి డిసెంబరు సంచికలో)



# దసరా సరదాలు

(బాల ప్రత్యేక విలేఖరి)

బాలా! మీ అందరి తరఫున మొన్న నేను మద్రాసులో దసరాకు జరిగిన బొమ్మల కొలువులు చూడడానికి వెళ్లేను. అందులో అన్నిటికన్నా పెద్దది ఎగ్జిబిషన్‌లో చామకూరు అన్నయ్య పెట్టింది. అందులో పెద్దలు, పిన్నలు అందరూ రాసిన బొమ్మలెన్నో ఉన్నాయి. ఈ బొమ్మలకొలువు ఎన్నో వేలమంది వచ్చిచూచారు. మన బాల అన్నయ్య, శరత్‌బోసు, ప్రకాశం తాతయ్య, సాంబమూర్తి తాతయ్య, రాధాకృష్ణయ్య, లీలాచిట్నిస్ అంతా చూచారు. మీతరఫున నేనూ చూశాను. అందులో చిన్నిచెల్లాయి అరవింద వ్రాసిన బొమ్మలు, ప్రసాద్ వేసిన బొమ్మలూ అన్నీ అందంగా వున్నాయి.

ఆ తరువాత దసరానాడు కేసరీ స్కూలులో 'బాల' పెట్టిన బొమ్మల కొలువు చూచాను. ఎంత బావుందనుకున్నావ్? విశ్వనాథం అన్నయ్యా, పిన్నీవచ్చి ఎంచక్కా బొమ్మలన్నీ పేర్చారు. ఆడవిలో పుట్టి అన్నవస్త్రాలు ఎరగని మనిషి క్రమంగా చెన్నపట్నం చేరేసరికి ఎలాగ అభివృద్ధి అయాడో ఆ కథంతా బొమ్మలరూపంలో పెట్టారు. చాలా బావుంది. అంతేకాదు. అక్కడ అడవిలో సింహాలూ పులులూ, ఎలుగుబంట్లు అన్నీవున్నాయి. పల్లెటూళ్లో గిలకనుయ్యి, పూరిగుడిసె, మట్టిగోడ్లు, పంటచేలు, ఒంటెద్దుబళ్లు, గుర్రాలు అన్నీవున్నాయి. బస్తీకిపోయేరోడ్డు కంకరిది. బస్సీలో పంపులు ఎలక్ట్రిక్, దీపాలు, రిక్షాలు, కారులు, పార్కులు, రైళ్లు, రేడియోలు, మేడలూ, వీధంతా నీళ్లపంపులూ అన్నీకనబడ్డాయి కొలువులో!

ఇంతే అనుకున్నావేమిటి? లీల, శకుం, సావిత్రి, శకుంతల భారతీ వాళ్లంతా నాటకాలు వేశారు. పాటలు పాడారు. మాపట్టాభికూడా పద్యం చదివాడు. కొలువు చూడడానికి వచ్చిన బాల లందరూ పాటలూ, పద్యాలూ చదివారు.

ఈ బొమ్మలకొలువు బాలలదైతే, పెద్దకొలువు ఆంధ్రమహిళాసభలో జరిగింది. అక్కడకూడా పాట పోటీలూ, నాటికలూ అవీ జరిగాయి.

బాలా! మీరుకూడా మీ మీ వూళ్లలో సరదాగా కొలువులు పెట్టుకొని దసరా సరదాగా గడిపారుకదూ?

## బాల కొలువు

'బాల' దసరాకొలువుకి చి|| లేకుమళ్ల విశాలాక్షి, సౌందర్యలక్ష్మి, కందాకల్పకం, వల్లూరి సావిత్రి, పాలూరి లీల, ది స్టూడెంట్సు ఎంపోరియం, ఎస్ప్లనేడు, మద్రాసు, వారు బొమ్మలను ఇచ్చినందుకు వారికి మా జేజేలు, జోతలు,

"బాల"

# బాలపజిల్

బాలలూ !

క్రిందటినెల ఇచ్చిన పజిల్ ఒకరైనా రైటుది పంపలేదు. అందుచేత ఆపజిలే యీనెలకూడా చిన్నమార్పుచేసి, తేలికగా ఇస్తున్నాం, బాగా ఆలోచించి మళ్లీపంపండి. ఈసారి మీరు పజిలన్నయ్యని ఓడించాలి. ఏదీ-చూద్దాం.

♦ మీరు 'బాల' లోని చదరాన్నే కత్తిరించి పంపాలి.

♦ మీపేరు, పూర్తి యడ్రసు చదరం పక్కని రాయాలి.

♦ చదరాలు 25 తేదీలోపుగా మాకు చేరాలి.

♦ చదరం పోస్టుకార్డుకి అంటించి పంపవచ్చును. కవరులో పంప అవుసరం లేదు.

"బాల" పజిల్, 1, లజ్ కార్నర్,
మద్రాసు 4.

---


# వాయిత్రి

మాటలు అస్పష్టముగా వచ్చుట, నత్తి, చొల్లుకారుట, ఉచ్చారణ లోపములనెల్ల బోగొట్టి కంఠ శ్రావ్య మొసంగును.

పోస్టేజి ప్రత్యేకము:: 30మా రూ॥2-8-0

వివరములకు :

ఆయుర్వేద సుగుణాలయము

154 చైనాబజారు, మద్రాసు 1.


---

## పిల్లల విపరీతచర్యలు — చికిత్స

బాలలూ!

ఇది మీతలిండ్రులు చదవాలి. వారికి చూపించండి.

సంగతేమిటంటే - కొందరు పిల్లల తెలివి తేటలు, ప్రవర్తన మామూలుగా ఈడుకు తగినట్లు ఉండదు. కొన్ని మానసిక కారణాలవలన వారినడవడిక అసాధారణముగాను, వింతగాను వుంటుంది. అటువంటి పిల్లలను పెంచడంలో ఎన్నో సమస్యలు, సందేహాలు వస్తూ వుంటాయి. అలాంటి సందేహాలువుంటే అవిమాకు రాయండి. మీకు ఉచితమైన సలహా ఇవ్వబడుతుంది.

సలహాలు కావలసిన వారు:


"అక్కయ్య"
మనోశాస్త్రవేత్త,
"బాలా" ఆఫీసు
మదరాసు 4

అని రాయండి.

సలహాలు ప్రతినెలా "బాల" లో వేస్తాము.

# బాలవినోద పజిల్

## పజిల్ నెం 5 చదరం




### అడ్డం వరుస

1. ఈసెలవులొస్తున్నాయి !
4. మంచి ఇదిగల కోడల్ని చూస్తే అత్త గారికి ఇష్టం
6. బాణము
7. జ్వరంవస్తే సరి, కొందరికి ఇదితప్పదు!
8. ఇది తాతకంటే అవ్వకే ఎక్కువ
9. దసరాలో అయితేనేం, ఉత్తి రోజుల్లో అయితేనేం, ఇంట్లో ఇది లేకపోతే అందమే లేదు!
12. ఈమెకు ఒక అక్షరం చేరిస్తే గుమ గుమ లాడుతుంది.
13. కొన్ని మిల్లుల్లో ఈబట్టలు నేస్తారు.

### నిలువు వరుస

1. దసరా ఇన్నిరోజులు జరుగుతుంది.
2. దసరా అంటే మీకు ఇది
3. వీనికీ, సోముకీ చాలా భేదముంది.
5. మాలో రెక్కలున్నవారున్నారు.
7. దీనిని ఎక్కువ చేయండి
10. దీనికంటే వేరు దైవంబు కలదే? (తిరగేసి)
11. ఇవి వెళ్లి మద్దిలతో చెప్పుకుందట.

# సెప్టెంబరు—అక్టోబరు "బాల" పోటీలు

## గెలిచినవారు

### సెప్టెంబరు

సెప్టెంబరు బాల పోటీలో చాల మంది రచనలు పంపారు. అందులో ఈ దిగువవారికి బహుమానాలు నిశ్చయించడమయింది.

మొదటి బహుమానం (రూ 10)

చి॥ పిరాట్ల అచ్యుత రాధాకృష్ణ గాంధీనగరం, (కాకినాడ)

రెండవ బహుమానం (రూ 5)

చి॥ మారెళ్ల రాధాకృష్ణ ఫ్రేజరుపేట, (కాకినాడ)

మూడవ బహుమానం (రూ 4)

(ఇద్దరికి రూ 2 చొప్పున)

చి॥ పి. సూర్యకాంతము R. C. M. స్కూలు (మాడుగుల)

చి॥ బాపరొతు రాజేశ్వరి (కోరాపుట్టి)

మరొ: సెప్టెంబరు, అక్టోబరు పోటీలలో బహుమతులు పొందినవారికి నవంబరు 15 తేదీని, వారివారి బహుమతులు పంపబడును.

### అక్టోబరు

ఈ పోటీలో ఎందరో బాలలు చక్కని బొమ్మలు పంపారు. సంతోషం. మొదటి మూడు బహుమానములు ఆడపిల్లలే తీసుకొనుట చిత్రము!

మొదటి బహుమానం (రూ 10)

చి॥ నామగిరి సత్యవతమ్మ (తుని)

రెండవ బహుమానం (రూ 6)

చి॥ అడివి ప్రేమకుమారి (భీమవరం)

మూడవ బహుమానం (రూ 4)

చి॥ కొల్లూరు సావిత్రి (వాల్తేరు)

ప్రత్యేక బహుమానములు

1. కె. చిరంజీవిరావు (బరంపురం)
2. కె. పురుషోత్తమరావు (కాకినాడ)
3. బొడ్డు వెంకట సుబ్బారాయుడు (ఏలూరు)
4. సి. హెచ్. నరసింహం (గజపతినగరం)
5. జినగా మల్లేశ్వరరావు (బరంపురం)

---

# "బాల" చందావివరాలు

సంవత్సరం చందా రూ 5_ (ప్రత్యేక సంచికలతోసహా)

విడి పత్రిక ఆరు అణాలు మాత్రమే!

సంక్రాంతి సంచిక రూ 1. చందారులకు ఉచితము.

వివరములకు: మేనేజరు, 'బాల', లజ్ కార్నర్, మదరాసు 4

# బాల పోటీపరీక్ష

## నవంబరు పోటీ

బాలా!

నువ్వు మంచికథలు రాయగలవా? కథలు నీసొంత మాటలతో, సరి కొత్త కథలై వుండాలి. వాచక పుస్తకాల్లోనివి, ఇతర పుస్తకాల్లోనివి కాకుండా, నీవు సొంతంగా కల్పించి, కొత్తకథ రాయాలి. రెండుపేజీలకు ఏమాత్రం మించకూడదు. అక్షరాలు కుదురుగా వుండాలి.

## కల్పనా కథ

మీరురాసే కథలో జంతువులు, పక్షులు, భూతాలు, దేవతలు మనుష్యులు-మీయిష్టం ఏవైనా వుండొచ్చు. కాని, రచన మీసొంతరచన అయి వుండాలి.

గెలిచినవారికి

మొదటి బహుమానం రూ 10

రెండవ బహుమానం రూ 6

మూడవ బహుమానం రూ 4

పంపబడును.

మీ రచనతో

నాలుగణాలు పంపండి

నాలుగణాలు మనియార్డరుగాని పోస్టు బిళ్లలుగాని పంపండి.

★ ఈ పోటీలో 15 ఏళ్లకు లోపువారే చేరాలి.

కవరుమీద "బాల పోటీ" అని పెద్ద అక్షరాలతో రాయాలి.

మీ కథలు మాకు నవంబరు 25 తేది లోపుగా చేరాలి.

ఈ పోటీలో 'బాల' ఎడిటర్ గారి అభిప్రాయమే న్యాయము.

"బాల పోటీ పరీక్ష"

c/o "బాల" 1, లజ్ కార్నర్, మదరాసు 4.




# రేడియో చిట్టిపాపల ప్రోగ్రాం

ప్రతి శనివారము పొద్దున్న 8-30 నుంచి 9 వరకు

[211 మీటర్లు, 41 మీటర్లమీదా వినొచ్చు]

నవంబరు 1-వ తేదీ శనివారం

పిల్లలారా రారండు;ఆడుదమా-పాడుమా-పాపీ; బంగారుపిచిక-చిన్ననాటిక; న్ని చిన్ని మీపాటలు; అనగా నగా-కథ; చిరంజీవులకి అక్కయ్య వెనలు; ఏదీ ఒకపాట?

-వ తేదీ శనివారం:

రంగుల రంగుల ఉయ్యాల-పాట; కిబావ-నాటిక; చిక్కుప్రశ్న; అనగా నగా-కథ; చిరంజీవులకి అక్కయ్య వెనలు;ఏదీ ఒకపాట?

5-వ తేదీ శనివారం:

నాగులచవితి-నాటిక; పామూ-పాయి చిక్కుప్రశ్న; చిరంజీవులకి అక్కయ్య దీవెనలు; ఏదీ ఒకపాట?

22-వ తేదీ శనివారం:

చేమంతిపూలు-పాట; అందరినీ మెప్పించాలంటే-నాటిక; దూలం రాజు పాటకథ; అనగా అనగా కథ; చిక్కుప్రశ్న; చిరంజీవులకి అక్కయ్య దీవెనలు; ఏదీ ఒకపాట?

29-వ తేదీ శనివారం:

వెన్నెల బాటల్లో; గొలుసు మాటలు; అనగా అనగా కథ; చిక్కుప్రశ్న; చిరంజీవులకి అక్కయ్య దీవెనలు; ఏదీ ఒకపాట?





# రేడియో పిల్లల ఆటవిడుపు ప్రోగ్రాం

[211 మీటర్లు, 31.36 మీటర్లమీదా వినవచ్చు]

[ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2-15 నుంచి 3 వరకు]

## నవంబరు

**2-వ తేదీ ఆదివారం**

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; సీతాకోక చిలుక-నాటిక; పుట్టిన రోజులు; ధృవుడు-నాటిక; తాతయ్యతో నవ్వులు; పోదామా.

**9-వ తేదీ ఆదివారం**

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; సూర్యుడు-ఎలుక-నాటిక; పుట్టిన రోజులు; తిమ్మరుసు-నాటిక; దీపావళి పాట; పోదామా.

**16-వ తేదీ ఆదివారం**

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; నాగులచవితికి (బసవరాజు పాట); వీరబాల వినోదాలు—నాటిక; పుట్టిన రోజులు; గరుత్మంతుడు-నాటిక; తమాషాలు; పోదామా.

**23-వ తేదీ ఆదివారం**

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; మర్యాదరామన్న-నాటిక; పుట్టిన రోజులు; సోక్రటీస్-నాటిక; రత్నహారము-పాటకథ; పోదామా.

**30-వ తేదీ ఆదివారం**

రారె చిన్నిపిల్లలార; ఉత్తరాల సంచి; జై భేతాళ! - నాటిక; పుట్టిన రోజులు; గారడీవాడు-నాటిక; తమాషాల గుత్తి; పోదామా.



# క్షయరోగము

'గత మార్చి 1947 లో, నా స్నేహితుడొకడు, ఆకలి మాంద్యము, దగ్గు, సాయంకాలము జ్వరము మొదలగు క్షయవ్యాధి సూచనలతో బాధపడెను. అనేక విదేశమందులతో చికిత్సబొందినను లాభములేనందున, నేను వానికి శ్రీ రాజకన్నప్పన్ గారి పరిచయముచేసితిని. వారు రోగిని పరీక్షించి, భస్మములను కొన్నిటినిచ్చెను. 10 దినములలో గుణము కనబడి, రోగికి జ్వరము, దగ్గు, తగ్గి, ఆకలి ఎక్కువైనది. చికిత్స పూర్తికాగానే సంపూర్ణారోగ్యము పొందెను. శ్రీ రాజకన్నప్పన్ గారి చికిత్సలో నాకు సంపూర్ణనమ్మకముగలదు. వారికి జయమగుగాక.'

మదరాను 4-7-1947 Sd. పి. కన్నయ్యనాయుడు.

ఉదయం 8 గం॥ నుంచి 10 గం॥ వరకు డాక్టరుగారిని చూడవచ్చును.

20 రోజులు (ఒకచికిత్స) మందు రూ॥ 20

## డాక్టరు ఏ. సి. రాజకన్నప్పన్

S/o దేవీపండిట్ ఏ. సి. కన్నప్పముదలియార్.

క్షయరోగ వైద్యశాల } 3-ఎ, మొదవాక్కం టాంక్ రోడ్డు, కీల్పాక్ పోస్టు, మదరాస్. (కెల్లీస్ బస్సుస్టాండుదగ్గర)

## కుష్ఠు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లివ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయును.

## మా ఔషధ రాజము లే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు,
10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు,
యోగ్యతాపత్రములు ఉచితము!

**రెడ్డి & కో.,** (రిజిస్టర్డు) ★ **H. O.** గోపాలపురం (వయా) తణుకు. తూ. గోదావరిజిల్లా.

బ్రాంచ్ ఆఫీసులు:

బెజవాడ గాంధినగరం ★ వాల్తేరు R. S. ★ కటక్ బక్సిబజార్ ★ నెల్లూరు కాపువీధి



**Edited and Published by N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore,**

నా గౌనుచూడు !



చి॥ అఖిలేశ్వరి (మచిలీపట్టణం)

బంగరు పాప



శ్రీ పైడా చలమయ్యగారి అమ్మాయి

ఉప్పుగుండూరు బాలసంఘం



సుబ్బారావు కృష్ణమూర్తి వెంకోజీరావు

ఈ బాలబృందము బుర్రకథలుచెప్పి ఆంధ్రదేశంలో గొప్పప్రచారం చేస్తున్నారు.